# ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం...

**– కథలాపూర్ మండల కేంద్రంలో రాస్తా రోకో...**
**– తహసిల్దార్ కు వినతి పత్రం అందజేత...**



కోరుట్ల మార్చి 16 (వుదయం ప్రతినిధి) భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు సోమవారం కథలాపూర్ మండల కేంద్రంలో మండల శాఖ అధ్యక్షులు మల్యాల మారుతి ఆధ్వర్యంలో రాస్తా రోకో చేపట్టి అనంతరం స్థానిక తహసీల్దార్ కు వినతి పత్రం అందజేశారు అనంతరం నాయకులు భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు కోడిపెల్లి గోపాల్ రెడ్డి భారతీయ జనతా పార్టీ కథలాపూర్ మండల అధ్యక్షులు మల్యాల మారుతి యువ మోర్చ నాయకులు కాసోజీ ప్రతాప్ లు మాట్లాడుతూ నెరవేర్చని రాష్ట్ర ప్రభుత్వం గతం లో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని అలాగే మండల రెవెన్యూ అధికారిగా పరిధిలోని ఉన్న ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేయడం జరిగిందన్నారు రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు అనేక హామీలు ఇవ్వడం జరిగింది కానీ వాటిలో ఏ ఒక్క హామీ కూడా ఇప్పటివరకు పూర్తి స్థాయిలో అమలు కాలేదు ముఖ్యంగా యువతకు జాబ్ క్యాలెండర్ నిరుద్యోగ భృతి వృద్ధాప్య వితంతు దివ్యాంగులకు పెన్షన్లు పేదలకు గృహ నిర్మాణ పథకం రైతులకు రైతు భరోసా భూ సమస్యల పరిష్కారం వంటి అనేక హామీలు ఇప్పటివరకు అమలుకు కావడం లేదని ప్రభుత్వం మీద నమ్మకం పెట్టుకొని ఓటు వేసిన ప్రజలు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పై తీవ్ర నిరాశ వ్యక్తం చేస్తున్నారని మండలంలోని రైతులు తీవ్రమైన ఆర్థిక సమస్యలను ఎదుర్కొంటున్నారు ప్రభుత్వ నిర్లక్ష్యంతో రైతులు ఇబ్బంది పడుతున్నారన్నారు ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతు భరోసా సమయానికి అందకపోవడంతో రైతులు పెట్టుబడుల కోసం అప్పుపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారెంటీల పేరుతో ఆరు అబద్ధాలు 66 మోసాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికి ఏదీ కూడా సక్రమంగా నిర్వహించలేక ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకతతో కొట్టుమిట్టాడుతోందని రైతుకు రాని భరోసా కలగానే సొంతం గృహం చీకట్లు నింపిన గృహ జ్యోతి అందని చేయూత కానరాని యువ వికాసం మహాలక్ష్మి అని మోసం వీటన్నింటిని చెప్పుకొని మాయమాటలతో ప్రజలను మభ్యపెట్టి గద్దెనెక్కిన ఈ కాంగ్రెస్ సర్కార్ ఇప్పటికైనా వీటన్నింటిని అమలు చేయాలి లేని పక్షంలో భారతీయ జనతా పార్టీ కథలాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులని ఎక్కడికక్కడ అడ్డుకుంటామని హెచ్చరిస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బద్రి సత్యం బండ అంజయ్య పిడుగు ఆనంద్ రెడ్డి సర్పంచులు మల్యాల రమేష్ చిందం సుధాకర్ కంటే రాజం నరెడ్ల రవి కథలాపూర్ మహేష్ గద్దం జీవన్ రెడ్డి జిల్లా సత్యం వొడ్డెటి సునీల్ ఉపసర్పంచ్ బొమ్మ మధు పచ్చిమట్ల గంగాధర్ దారావత్ రాంసింగ్ లోక్యా నాయక్ కల్లెడ ప్రసాద్ మల్యాల శ్రీకర్ వినయ్ లింగమూర్తి భూమయ్య నరేష్ రాజేష్ సాయిరెడ్డి మహేష్ నరేందర్ నరేష్ రాజేష్ సాయి రాజేష్ ప్రశాంత్ నవీన్ ప్రవీణ్ సత్యం అంజయ్య నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# తహసిల్దార్ కు వినతిపత్రం సమర్పించిన కోరుట్ల బీజేపీ నేతలు...

కోరుట్ల మార్చి 16 (వుదయం ప్రతినిధి) భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణ శాఖ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ఎన్నికల సమయంలో ప్రజలకు అనేక హామీలు ఇచ్చింది కానీ వాటిలో ఏ ఒక్క హామీని కూడా ఇప్పటివరకు పూర్తిస్థాయిలో అమలు చేయలేదు.

ముఖ్యంగా యువతకు జాబ్ క్యాలెండర్ నిరుద్యోగ భృతి వృద్ధాప్య పింఛంతో దివ్యాంగులకు పెన్షన్లు కల్యాణ లక్ష్మి పేదలకు గృహ నిర్మాణ పథకం రైతులకు రైతు భరోసా భూ సమస్యల పరిష్కారం వంటి అనేక హామీలను ఇప్పటివరకు అమలు కావడం లేదని ప్రభుత్వం మీద నమ్మకం పెట్టుకొని ఓటు వేసిన ప్రజలు ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై తీవ్ర నిరాశ వ్యక్తం చేస్తున్నారు రైతులు తీవ్రమైన ఆర్థిక సమస్యలను ఎదుర్కొంటున్నారు ప్రభుత్వ నిర్లక్ష్యంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు.

ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతు భరోసానికి అందకపోవడంతో రైతులు పెట్టుబడుల కోసం అప్పులపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది వృద్ధాప్య వితంతు దివ్యాంగులకు ప్రభుత్వం అందించే ఆసరా పెన్షన్లు అర్హులైన లబ్ధిదారులకు అందడం లేదు. మండలంలో దరఖాస్తు చేసుకున్న అనేక మంది వృద్ధులు వికలాంగులు ఒంటరి మహిళలకు ఇప్పటికీ పెన్షన్ మంజూరు కాలేదు అర్హులైన లబ్ధిదారులందరికీ దరఖాస్తులను వెంటనే ఆమోదించి వారికి పెన్షన్ అందించాలని ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని బిజెపి పక్షాన కోరుతున్నామన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వ నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులో ప్రజలు దరఖాస్తులు సమర్పించినప్పటికీ వారి సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదు ఆ దరఖాస్తులను తక్షణమే పరిష్కరించి ప్రజలకు న్యాయం చేయాలని



కోరుతూ కోరుట్ల తహసిల్దార్ కు సోమవారం వినతి పత్రాన్ని అందజేసిన కోరుట్ల పట్టణ మండల భారతీయ జనతా పార్టీ వివిధ హోదార నాయకులు కార్యకర్తలు.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కస్తూరి లక్ష్మీనారాయణ ప్రధాన కార్యదర్శిలు ఎర్ర రాజేందర్ చెట్లపల్లి సాగర్ ఉపాధ్యక్షుడు మైదాన్ సత్యనారాయణ గిన్నెల శ్రీకాంత్ పోతుగంటి శ్రీనివాస్ ఇత్యాల నవీన్ మచ్చ శేఖర్ తులసి కృష్ణ బిక్కం అశోక్ భారతీయ జనతా యువమోర్చా కోరుట్ల పట్టణ అధ్యక్షుడు కలాల సాయిచంద్ మర్రిపల్లి నవీన్ నల్లరాజ్యం బాల్క ప్రేమ్ సాగర్ ఆడేపు ప్రణయ్ భారతీయ జనతా పార్టీ భారతీయ జనతా యువమోర్చా వివిధ హోదా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు జాబ్ మేళా

**– జిల్లా ఉపాధికల్పనాధికారి లక్ష్మీ**



గద్వాల మార్చి 16 (వుదయం ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లాలోని నిరుద్యోగ యువతకు వివిధ కంపెనీలలో ఉపాధి అవకాశాలు కల్పించేందుకు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి లక్ష్మి (ఇంచార్జి) ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళా ఈ నెల 17వ తేదీన ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 2.00 గంటల వరకు ఐడిఓసి కాంప్లెక్స్, బీ-30/1 వద్ద నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ జాబ్ మేళా ద్వారా వివిధ కంపెనీలలో సుమారు 200 ఉద్యోగాల భర్తీ చేపట్టనున్నట్లు వెల్లడించారు. జాబ్ మేళాలో 18 నుండి 35 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన నిరుద్యోగ యువత మరియు 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ,ఐటీఐ, డిప్లొమా, బీటెక్, ఎంబీఏ విద్యార్హతలు కలిగిన వారు అర్హులని పేర్కొన్నారు. ఈ జాబ్ మేళాలో శుభ గృహ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్, పుస్తకం ఆగ్రోటెక్ లిమిటెడ్, పి.ఎం.కె.కె. గద్వాల్, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్, ఎస్బీఐ గద్వాల్ వంటి సంస్థలలో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని తెలిపారు. శుభ గృహ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ మరియు మార్కెటింగ్ మేనేజర్ పోస్టులకు హైదరాబాద్‌లో సుమారు 50 ఉద్యోగాలు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. అభ్యర్థులు తప్పనిసరిగా ఎంప్లాయిమెంట్ కార్డు నమోదు చేసుకొని జాబ్ మేళాలో హాజరుకావాలని సూచించారు. నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇతర వివరాల కోసం 8374347445 నంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.

# బడ్జెట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా అమరవీరులకు బీఆర్ఎస్ నేతల నివాళి



హైదరాబాద్/సంగారెడ్డి (వుదయం): బడ్జెట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా హైదరాబాద్‌లోని గన్ పార్క్ మార్టీర్స్ మెమోరియల్ వద్ద అమరవీరుల స్థూపానికి కే . టీ . రామ రావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రకటించిన ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పించాలని, వాటి అమలుకు బడ్జెట్‌లో తగిన నిధులు కేటాయించాలని బీఆర్ఎస్ నేతలు డిమాండ్ చేశారు. అనంతరం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ప్లకార్డులు ప్రదర్శిస్తూ ప్రభుత్వంపై నిరసన వ్యక్తం చేశారు. "రైతులకు వెన్నుపోటు రాహుల్‌కు 1000 కోట్లు, రాహుల్ బంధు కాదు రైతు బంధు కావాలి, పెన్షన్లు పెంచే మాట మరిచారు. పేదవాళ్ల నడ్డి విరిచారు, మహాలక్ష్మి పథకం మాట మరిచారు, మహిళలను నట్టేట ముంచారు అంటూ నినాదాలు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలపై తీవ్ర విమర్శలు గుప్పించారు.

# పేదల జోలికి వస్తే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు ఆమరణ దీక్ష చేస్తా

**– కాంగ్రెస్ నాయకులపై ఎస్సీ ఎస్టీ కమిషన్ కు ఫిర్యాదు చేస్తాం**




నారాయణపేట టౌన్ మార్చి 16(వుదయం ప్రతినిధి): నారాయణ పేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే అనుచరులు కాంగ్రెస్ పార్టీ రెడ్డి దొరల ఆగడాలు శృతిమించిపోతున్నాయని బీఎస్పీ జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్ ఆరోపించారు.సోమవారం నారాయణ పేట పట్టణ కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ధన్వాడ మండలం చీకర్ల గడ్డ తండాకు చెందిన ఎస్టీ గిరిజనులు గత 70 ఏండ్లుగా సర్వే నంబర్ 708లో 5-32 గుంటల భూమిని సాగు చేసుకుంటూ,పట్టా హక్కులు పొంది ఉన్నారని,ప్రస్తుతం రైతుల నుండి బలవంతంగా ఆ భూమిని లాక్కోవడానికి కొండాపూర్ గ్రామానికి చెందిన అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు శేఖర్ రెడ్డి,మాధవ రెడ్డి,మరికొంత మంది ఎమ్మెల్యే అనుచరులు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.ధన్వాడ మండలంలో ఎమ్మెల్యే అనుచరులు,కాంగ్రెస్ పార్టీ నాయకుల దౌర్జన్యాలు విపరీతంగా పెరిగిపోతున్నాయన్నారు. న్యాయం కోసం బాధిత గిరిజన రైతులు ఎమ్మెల్యే బంగళాకు పోతే వాటాలు అడగడం అత్యంత దుర్మార్గమన్నారు. నారాయణ పేట నియోజకవర్గంలో ప్రజా పాలనా నడుస్తున్నదా? లేక రెడ్డిల పాలన నడుస్తున్నదా? అంటూ ప్రశ్నించారు.గిరిజన రైతుల భూముల జోలికొస్తే కాంగ్రెస్ ఎమ్మెల్యే కార్యాలయం ముందు బాధిత రైతుల కోసం ఆమరణదీక్ష కు సిద్ధమన్నారు.కాంగ్రెస్ పార్టీ నాయకులపై ఎస్సీ ఎస్టీ కమీషన్,మానవ హక్కుల కమీషన్ కు పిర్యాదు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు అశోక్,అజయ్ కుమార్,వెంకటన్న ముదిరాజ్,శివ, బాధిత రైతులు సంజీవ్ నాయక్,బాలు నాయక్,పాండు నాయక్,గోపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద విద్యార్థి కి బాసటగా నిలిచిన మల్లేష్ యాదవ్




వెల్దండ మార్చి 16 (వు దయం ప్రతినిధి): మండల పరిధిలోని గుండాల గ్రామ పంచాయతీ కి చెందిన మల్లేష్ యాదవ్ ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన మాట ప్రకారం గుండాల గ్రామానికి చెందిన ఏకుల అంకిత ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థిని కలుసుకుని ఆమె పరిస్థితిని తెలుసుకుని చలించిపోయారు.తన స్నేహితురాలి లాప్‌టాప్‌ను ఉపయోగించి చదువుకుంటున్నానని, తనకు స్వంతంగా లాప్‌టాప్ లేదని ఆ విద్యార్థిని తెలియజేయడంతో మల్లేష్ యాదవ్ చలించిపోయాడు. అప్పుడు విద్యార్థి మంచిగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదిగి కుటుంబం బాగుపడాలనే ఉద్దేశంతో ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం 100 రోజులు గడవకముందే ఆ విద్యార్థినికి లాప్‌టాప్ అందించడం జరిగింది.ఎన్నికలు వస్తుంటాయి, పోతుంటాయి. కానీ ఒక నాయకుడు ప్రజల సమస్యలను అర్థం చేసుకుని, వారికి సలహాదారుగా ఉండాలి. నాయకుడు ప్రభుత్వం మరియు ప్రజల మధ్య వారధిగా నిలిచినప్పుడు మాత్రమే అతను నిజమైన నాయకుడు అవుతాడు. ఇచ్చిన మాట ప్రకారం ఈరోజు ఆ విద్యార్థినికి లాప్‌టాప్ అందించడం చాలా ఆనందంగా ఉందని మల్లేష్ తెలియజేశారు. అదేవిధంగా అడిగిన వెంటనే నిర్మాణ్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి రాం శ్రీనివాసులు సార్ గారు సానుకూలంగా స్పందించి, నిరుపేద విద్యార్థినికి అండగా నిలిచినందుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. దీనికి సహకరించిన లవ కుమార్ కు కూడా ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపడం జరిగింది.గుండాల గ్రామ ప్రజల ఆశీర్వాదం ఉండి వారి అండదండలతో ముందు ముందు రాబోయే రోజుల్లో ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో చేస్తానని మల్లేష్ యాదవ్ తెలియజేశారు.

# తాటిచెట్టు పైనుండి పడి గీతా కార్మికుడు మృతి



కొండపాక, మార్చి 16(వుదయం ప్రతినిధి): మండల పరిధిలోని గిరాయపల్లి గ్రామానికి చెందిన గీతా కార్మికుడు అరిగేల చంద్రయ్య గౌడ్ (57) కల్లుగీత కార్మికునిగా పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. ఎప్పటిలాగే కళ్ళు గీయడానికి తాడిచెట్టు ఎక్కిన చంద్ర గౌడ్ గత 17 రోజుల క్రితం తాటి చెట్టు పై నుండి ప్రమాదవశాత్తు కింద పడి తీవ్ర గాయాల పాలయ్యారు, మెరుగైన చికిత్స కోసం హైదరాబాదులోని నిమ్స్ హాస్పిటల్ కు తరలించగ చికిత్స పొందుతూ సోమవారం రోజు చంద్రయ్య గౌడ్ మృతి చెందాడు. నిరుపేద కుటుంబానికి చెందిన చంద్రయ్య గౌడ్ కు భార్యా, కుమారుడు ఉన్నారు.మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు గ్రామస్థులు.

# కేలో ఇండియా అస్మిత ఉమెన్స్ స్టేట్ లీగ్‌లో గోల్డ్ మెడల్ సాధించిన నందిగారి సహస్రకు ఘన సన్మానం



సంగారెడ్డి (వుదయం): సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణానికి చెందిన శ్రీ వీరశైవ సమాజం సిద్ధాపూర్ కాలనీ, శ్రీకృష్ణ నగర్ కాలనీ అధ్యక్షులు నందిగారి సంతోష్ కుమార్ కుమార్తె కుమారి నందిగారి సహస్ర కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన కేలో ఇండియా అస్మిత ఉమెన్స్ స్టేట్ లీగ్ 2025-26 పోటీల్లో ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ సాధించి అందరి ప్రశంసలు అందుకుంది. ఈ పోటీలు నిర్మల్ జిల్లా బైంసా పట్టణంలో నిర్వహించబడినాయి.

ఈ సందర్భంగా గోల్డ్ మెడల్ సాధించిన నందిగారి సహస్రను మరియు ఆమెకు ప్రోత్సాహం అందించిన తల్లిదండ్రులు, కోచ్‌లను అపర్ణ శివరాజ్ పాటిల్ సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఆమె సాధించిన విజయంతో ప్రాంతానికి గర్వకారణమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రాండ్ మాస్టర్ సాజిద్ , ముజీబ్ , టెక్నికల్ అడ్వైజర్ మహమూద్, మహమ్మద్ షఫీ , శ్రీనివాస్ చిన్న మాస్టర్ , వీరశైవ సమాజం జిల్లా సలహాదారు అమ్మిశెట్టి జయప్రకాశ్, వీర మహేందర్ అడ్వకేట్ (జిల్లా ఉపాధ్యక్షులు), టిఆర్ఎస్ జిల్లా నాయకులు సిహెచ్ సత్యనారాయణ, భాస్కర్, మోహన్ తదితరులు పాల్గొని నందిగారి సహస్రను అభినందించారు. అలాగే సదాశివపేట పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు కూడా కార్యక్రమంలో పాల్గొని ఆమె భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# విద్యార్థులు ఉన్నత చదువుల పైన దృష్టి సారించాలి నారాయణపేట షీ టీం పోలీసులు




నారాయణపేట టౌన్ మార్చి 16(వుదయం ప్రతినిధి): జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా కేంద్రంలోని లిటిల్ స్టార్స్ పాఠశాలలో సోమవారం షీ టీమ్ పోలీసులు విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా గుడ్ టచ్ - బ్యాడ్ టచ్, మహిళల రక్షణకు సంబంధించిన చట్టాలు, ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ వంటి సమస్యలపై వివరించారు. అలాగే అధికంగా సెల్‌ఫోన్ వినియోగించడం వల్ల కలిగే అనర్థాలు, సోషల్ మీడియా దుర్వినియోగం వల్ల ఎదురయ్యే ప్రమాదాల గురించి అవగాహన కల్పించారు.

విద్యార్థులు సోషల్ మీడియాకు దూరంగా ఉండి ఉన్నత చదువులపై దృష్టి సారించాలని సూచించారు. అమ్మాయిలు ఏదైనా వేధింపులకు గురైతే నిర్భయంగా పోలీసులకు షి టీమ్ ఫోన్ నెంబర్ 8713670398 కి ఫిర్యాదు చేయాలని, ఫిర్యాదు చేసిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఈ సందర్భంగా షీ టీమ్ కానిస్టేబుల్ బాలరాజు, చేనప్ప లు మాట్లాడుతూ విద్యార్థులు తమ భద్రతపై అప్రమత్తంగా ఉండాలని, తల్లిదండ్రులు ఉపాధ్యాయులతో ఏ సమస్యనైనా పంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లిటిల్ స్టార్ ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ ఉమాదేవి ,ఉపాధ్యాయులు, షీ టీమ్ పోలీసులు జ్యోతి, కవిత ,విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్ర రైతాంగానికి రైతు భరోసా ఏకకాలంలో ఇవ్వాలి

**– ఏ ఐ యు కె ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి యాదగిరి**

నారాయణపేట మార్చి 16(వుదయం ప్రతినిధి): రాష్ట్ర ప్రభుత్వం రైతంగానికి యాసంగి సీజన్ కు సంబంధించిన రైతు భరోసా రూపాయలను ఏకకాలంలో రైతులకు చెల్లించాలని, రైతులు పండించిన పంటలకు మక్కా జొన్న, ఎర్రజొన్న ,చెరుకు పంటలకు కనీసం మద్దతు ధరలను అమలు చేయాలనె డిమాండ్ తో అఖిలభారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నారాయణపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం ఏవో శ్రీధర్ కి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా అఖిలభారత రైతు సంఘం (ఏఐయుకేఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి బి యాదగిరి మాట్లాడుతూ దేశంలోనూ రాష్ట్రంలోనూ రైతాంగం బ్రతుకులు దినదిన గండంగా మారుతున్నాయి. ప్రభుత్వాలు నకాలంలో స్పందించడంలో విఫలమవుతున్నాయన్నారు. దీనివల్ల రైతాంగం తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులకు గురై రైతులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితికి వచ్చిందన్నారు.వర్షాకాలం సీజన్ ముగిసి యాసంగి (రబీ )సీజన్ అర్ధకాలం పూర్తయిపోయింది రైతులు అనేక ఇబ్బందులకు గురవుతూ విత్తనాలు, ఎరువులు ,ట్రాక్టర్ బాడుగలు, నాట్లు తదితర వ్యవసాయ ఖర్చుల నిమిత్తం పెద్ద మొత్తంలో పెట్టుబడులు పెట్టుటకై ప్రైవేటు వడ్డీ వ్యాపారస్తుల దగ్గర అధిక వడ్డీలకు తీసుకువచ్చి పెట్టుకుంటున్నారన్నారు. ప్రభుత్వం రైతు భరోసా సకాలంలో ఇవ్వకపోవడంతో రాష్ట్ర రైతాంగం అప్పుల పాలై తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాబట్టి ప్రతి సీజన్ కు సంబంధించి రైతు భరోసా రూపాయలను సకాలంలో వేయడం అత్యంత అవసరం ప్రస్తుతానికి రాష్ట్ర ప్రభుత్వం భరోసా డబ్బులను విడతల వారీగా విడుదల చేస్తామనడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రకటించిన విడతలు పూర్తి కావడానికి పుణ్యకాలం గడిచి మళ్ళీ వానాకాలం సీజన్ మొదలవుతుందన్నారు. మూలిగె నక్కపై తాటికాయ పడ్డట్టు రైతాంగానికి ఊపిరి సలుపుపోకుండా పెట్టుబడులు పెట్టి గిట్టుబాటు ధర రాక ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు మద్దతు లేక ప్రస్తుత మార్కెట్లో దళారులదే రాజ్యం నడుస్తుందన్నారు. కేంద్ర వ్యవసాయ ధరల నిర్ణయ కమిషన్ కేవలం ధరలు నిర్ణయించి చేతులు దులుపుకోవడం వరకే పరిమితం అవుతుందన్నారు.



సరిపడిన యంత్రాంగం లేకపోవడం వల్ల రైతాంగం భారీ నష్టాలకు గురవుతున్నారు అన్నారు. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసాను సకాలంలో చెల్లించి రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేస్ )జిల్లా ఉపాధ్యక్షుడు చెన్నారెడ్డి, కృష్ణయ్య, సహాయ కార్యదర్శి కొండ నర్సింలు, బి నారాయణ, బాలకృష్ణ, ఏ రాములు, సిరి దస్తప్ప, ఎడ్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక హక్కుల కోసం పోరాటం కొనసాగిస్తాం




**నల్గొండ, మార్చి 16(వుదయం జిల్లా ప్రతినిధి):**
కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై నికరంగా పోరాడుతామని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు దండంపల్లి సత్తయ్య, జిల్లా సహాయ కార్యదర్శి అవుట రవీందర్ తెలిపారు. శని, ఆదివారాల్లో నల్గొండ పట్టణంలోని ఎఫ్‌సీఐ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన సీఐటీయూ 13వ జిల్లా మహాసభలో నల్గొండకు చెందిన దండంపల్లి సత్తయ్యను జిల్లా ఉపాధ్యక్షుడిగా, అవుట రవీందర్‌ను జిల్లా సహాయ కార్యదర్శిగా ఎన్నుకున్నారు.అదేవిధంగా కార్యవర్గ సభ్యులుగా భీమగాని గణేష్ (తిప్పర్తి మండల కన్వీనర్), పోలే సత్యనారాయణ (నల్గొండ మండల కన్వీనర్), నెలగొందరాసి లింగయ్య (కనగల్ మండల కన్వీనర్), అద్దంకి నరసింహ (ట్రాన్స్‌పోర్ట్ రంగం), జంజరాల శ్రీనివాస్ (మిషన్ భగీరథ), నలపరాజు సైదులు (ఎల్ఐసీ రంగం), సలివోజు సైదాచారి (భవన నిర్మాణ రంగం), చింతకాయల సంతోష్ (మున్సిపల్ రంగం), సుంకర బోయిన వెంకన్న (హమాలి రంగం), గంజి రాజేష్ (పవర్‌లూమ్ రంగం), సిహెచ్ అనురాధ (శ్రామిక మహిళ) తదితరులు ఎన్నికయ్యారని తెలిపారు.ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాల్లో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించినట్లుగా ఆశా, అంగన్వాడీ, ఐకేపీ, వీవోఏలకు కనీస వేతనం రూ.18,000 అమలు చేయాలని డిమాండ్ చేశారు. హమాలి, ట్రాన్స్‌పోర్ట్ రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ఆటో కార్మికులకు సంవత్సరానికి రూ.12,000 ఆర్థిక సహాయం వెంటనే అమలు చేయాలని కోరారు.కార్మికులు పోరాటాల ద్వారా సాధించిన చట్టాలను రద్దు చేసి తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేసి, పాత 29 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.కార్మిక పోరాటాలపై జరుగుతున్న నిర్బంధాలను ప్రజలు, ప్రజాతంత్ర వాదులు ఖండించాలని విజ్ఞప్తి చేశారు.

# అంగన్వాడీల అరెస్టు అమానుషం




**సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్**
**దమ్మపేట మార్చి16 (వుదయం ప్రతినిధి):**
కాంగ్రెస్ ప్రభుత్వం అంగన్వాడి ఉద్యోగులకు వేతనాలు పెంచుతామని ఎన్నికల మేనిఫెస్టోలో పెడితే అది నమ్మి ఓట్లు వేస్తే పెండింగ్ వేతనాలు ఇవ్వాలని ఎన్నికల వాగ్దానాలు అమలు చేయాలని అడిగితే ఈ ప్రభుత్వానికి నేరంగా కనబడుతుందని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ అన్నారు. అంగన్వాడీ ఉద్యోగుల హైదరాబాద్ ధర్నాకు వెళుతున్న అంగన్వాడి రాష్ట్ర నాయకత్వాన్ని అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అక్రమ అరెస్టులు ఖండిస్తూ సోమవారం తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.
ఈ సందర్భంగా అర్జున్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి న తర్వాత అంగన్వాడి ఉద్యోగుల ఏ ఒక్క సమస్య పరిష్కారానికి చొరవ చూపలేదని,ఇస్తున్నటువంటి కొద్దిపాటి వేతనాలు కూడా నెలలు తరబడి పెండింగ్లో ఉంటున్నాయని పని భారం మాత్రం విపరీతంగా పెంచి అంగన్వాడీలను మానసికంగా వేధిస్తున్నారని అన్నారు. సమస్యల పరిష్కారానికి పై అధికారుల దృష్టికి తీసుకు వెళ్ళటానికి ఆందోళన నిర్వహిస్తుంటే మహిళలు అని చూడకుండా అర్ధరాత్రి ఇండ్ల మీద పడి వేటాడి భయభ్రాంతులకు లోన్ అయ్యేటట్లు అరెస్టుల పర్వం కొనసాగిస్తుందని, గత పాలకులకు పట్టిన గతే కాంగ్రెస్కు పడుతుందని అన్నారు. అనంతరం సిఐటియు మండల కన్వీనర్ మురహరి రఘు మాట్లాడుతూ అరెస్టు చేసిన అంగన్వాడి రాష్ట్ర నాయకులను తక్షణమే విడుదల చేయాలని ఎన్నికల వాగ్దానం మేరకు 18 వేల రూపాయల వేతనం పెంచాలని పెండింగ్ టిఏ,డిఏలు సెంటర్ హద్దులు గ్రాడ్యుటి డబ్బులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రామకృష్ణ అంగన్వాడి వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ సభ్యులు సూరమ్మ, జ్యోతి, రాజ్యలక్ష్మి,శాంతి, కవిత, వెంకటేశ్వరమ్మ,జయ, జానకి, పాల్గొన్నారు.

# పాఠశాలలో చెట్ల నరికివేతపై వివాదం

**నల్గొండ, మార్చి 16(వుదయం జిల్లా ప్రతినిధి):**
నల్గొండ అర్బన్ రెసిడెన్షియల్ బోయవాడ ప్రభుత్వ పాఠశాలలో చెట్లను నరికివేయడం వివాదానికి దారితీసింది. పాఠశాల ఆవరణలో ఉన్న పచ్చని చెట్లను ఆదివారం నరికి వేసినట్లు ఆరోపణలు వెలువడ్డాయి.ఈ ఘటనపై స్కూల్ స్పెషల్ ఆఫీసర్ పులిపాటి అంజలి స్పందిస్తూ తన ప్రమేయం లేకుండానే ఇది జరిగిందని తెలిపారు. అయితే విషయం తెలుసుకున్న ఫారెస్ట్ అధికారులు పాఠశాలకు చేరుకుని పరిశీలించారు. చెట్ల వేర్ల వద్ద చెట్లు ఎండిపోవడానికి మందు చల్లినట్లుగా ఉన్న ఆనవాళ్లను సేకరించినట్లు సమాచారం.
చెట్లు లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పాఠశాల వంట మాస్టర్ ఆవేదన వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయడానికి నీడ లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. అలాగే ఎండలో తాగునీరు వేడెక్కిపోవడంతో విద్యార్థులు తాగలేకపోతున్నారని విద్యార్థులు చెప్పారు .ఈ ఘటనపై పూర్తి స్థాయి విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.

# సిఆర్పిల సమస్యలు పరిష్కరించాలి



**ఎండిఓ రవీందర్ రెడ్డి కి వినతిపత్రం**
**దమ్మపేట మార్చి 16 (వుదయం ప్రతినిధి):**
దమ్మపేట మండలంలో ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రవీందర్ రెడ్డి కి సీఆర్పీల సమస్యలపై వినతిపత్రం ఇవ్వడం జరిగింది సిఆర్పి యూనియన్ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అధ్యక్షులు పాండ్యా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో వగ్గేల వెంకటేశ్వరరావు తో కలిసి ఎంపీడీవో కు సీఆర్పీల సమస్యలను వివరించడం జరిగింది సిఆర్పిల కంటే ముందు మండలస్థాయిలో ఎమ్మార్పీలు గా ప్రభుత్వ ఉపాధ్యాయులు ఉండేవారు... రైట్ టు ఎడ్యుకేషన్ యాక్ట్ ప్రకారం ||ప్రభుత్వ ఉపాధ్యాయుల స్థానంలో బి, ఈ, డి,టెట్ అర్హత ఉన్న అభ్యర్థులను ఎంపికచేయడం జరిగింది. గత 13 సంవత్సరాల నుండి కాంప్లెక్స్ పరిధిలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను సందర్శిస్తూ హ్యాబిటేషన్ వరధిలో ఉన్న బడి బయట పిల్లలను గుర్తిస్తూ వారిని మళ్లీ పాఠశాలలో చేర్పించి వారి విద్యాభివృద్ధికి కోసం నిరంతరం కృషి చేస్తున్నాము. పేద, మధ్యతరగతి విద్యార్థులు ఎక్కువ మంది ప్రభుత్వ పాఠశాలలోనే చదువుతూ ఉంటారు. వారిని నిరంతరం వారి తల్లిదండ్రులతోనే మాట్లాడుతూ విద్యార్థులందరూ పాఠశాలకు హాజరయ్యేల వారి విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నాము. ఏకోపాధ్యాయ పాఠశాలలో భోదన చేస్తున్నాము.. అయినా ప్రభుత్వం ఎందుకో మాపై చిన్న చూపు చూస్తుంది. ఉపాధ్యాయ అర్హత ఎం ఏ, ఎం ఎస్ సి ,బిఎస్సి బీఈడీ ,టెట్ కలిగిన మాకు కనీస వేతనాలు అందక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నాము. కాంప్లెక్స్లో ఉన్న ప్రతి పాఠశాలను సందర్శనకు సుదూరంగా ఉన్న ప్రాంతాలకు వెళ్ళవలసిన బాధ్యత మాపై ఉన్నది దానికి ఎంతో వ్యయ ప్రయాసలతో కూడిన పని, మాకు ఇచ్చే అరకొర జీతంతో సుదూర ప్రాంత పాఠశాలలో సందర్శన చేయడం చాలా కష్టతరమైన పని మేము మా స్వంత డబ్బులతో ప్రయాణ భారాన్ని మోస్తున్నాము.సిఆర్పి (సి ఆర్ పి )ల పేర్లు మార్చాలి క్లస్టర్ రిసోర్స్ టీచర్లుగా(క్రట్ ) మార్చాలి మమ్మల్ని పర్మినెంట్ చేయాలి. అప్పటి వరకు కనీసం టైం స్కేల్ ఇవ్వాలి. మాకు ప్రావిడెంట్ ఫండ్ (పీయఫ్ ) తో పాటు ఆరోగ్య భీమా కల్పించాలి. (పాఠశాల సందర్శన సమయంలో సిఆర్పీ లకు ఏదైనా ప్రమాదం జరిగితే ప్రభుత్వం ప్రమాద బీమా కింద 25 లక్షలు ఇవ్వాలి)ప్రతి సంవత్సరం టర్మినేషన్ (రెన్వాల్, బాండ్మెంట్) అనేని లేకుండా విధులు నిర్వహించుకొనే అవకాశాన్ని సి ఆర్ పి లకు కల్పించాలి.రోజుకో పాఠశాల సందర్శన చేయడం కొరకు సీఆర్పీలకు ట్రావెలింగ్ అలవెన్సులు మంజూరు చేయాలి. మేము ఉపాధ్యాయ అర్హత కలిగి ఉన్నాము. వారికి జిల్లా, అంతర్ జిల్లా బదిలీల అవకాశం కల్పించాలి.)చనిపోయిన సిఆర్పి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి. సిజర్పిల సంఖ్య ఆధారంగా చేసుకుని జీతాభృత్యాల వ్యత్యాసాలను సర్దుబాటు చేయాలి (ఇప్పటిదాకా కొంతమంది సీఆర్పీలు చనిపోయారు. కొందరు రిజైన్ చేశారు.) బెనిఫిట్స్ అనేవి లేకపోవడం వల్ల అన్ని సంవత్సరాలు ప్రభుత్వాలకు సేవలందించిన మమ్ములను ఖాళీ చేతులతో ఇంటికి పంపడం అనేది అత్యంత దురదృష్టకరమైనది.కావున రిటైర్మెంట్ బెనిఫిట్స్ కింద 20 లక్షల రూపాయలు ప్రకటించాలి.పైన తెలిపినవన్ని మేము గత 13 సంవత్సరాల నుండి ప్రభుత్వాలను కోరుతున్నాము. పక్కన ఉన్న ఆంధ్రప్రదేశ్లో తెలంగాణ సి ఆర్ పి ల కంటే అధిక జీతము, పేరులో మార్పు ఇంకా చాలా విధాలుగా వారు లాభం పొందుతున్నారు అని ఎంపీడీవో కు వివరించారు.

# బంద్ పిలుపు




**చండూరు, మార్చి 16 (వుదయం విలేఖరి):**
చండూరు పట్టణంలో (బీజేపీ) కార్యకర్తలపై కాంగ్రెస్గుండాలు దాడి చేశారని ఆరోపిస్తూ బీజేపీజిల్లా కమిటీరేపు (మంగళవారం) చండూరు పట్టణ బంద్ కు పిలుపునిచ్చింది . ఈ బంద్కార్యక్రమం ఉదయం 9ంటల నుంచి ప్రారంభమవుతుందని పార్టీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి తదితర రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొననున్నట్లు పేర్కొన్నారు. బీజేపీ మునుగోడు నియోజకవర్గ నాయకులు, చండూరు మండల, మున్సిపల్ నాయకులు, కార్యకర్తలు, యువకులు మరియు గ్రామ ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొనాలని పార్టీ నాయకులు కోరారు. ఉదయం 8 గంటలలోపు అందరూ కస్తాల ఎక్స్ రోడ్ వద్దకు చేరుకోవాలని మండల పార్టీ అధ్యక్షుడు ముదిగొండ ఆంజనేయులు, మండల ప్రధాన కార్యదర్శి ఆవుల అశోక్ యాదవ్ తెలిపారు.

# కాంగ్రెస్ నేతల ఇఫ్తార్ విందు



**మధిర మార్చి 16(వుదయం ప్రతినిధి):**
మధిర మండలం తొర్లపాడు లో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసిన గ్రామ కాంగ్రెస్ నాయకులు.తొండల గోపవరం గ్రామపంచాయతీ పరిధిలో తోర్లపాడు గ్రామం నందు రంజాన్ మాసం సందర్భంగా ఉపవాసం ఉంటున్న భక్తులకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మతాలకతీతంగా ఏర్పాటు చేయడం జరిగినది ఈ కార్యక్రమానికి స్థానికులు మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ మండల కాంగ్రెస్ నాయకులు నిడమానూరు వంశీకృష్ణ, సర్పంచ్ షేక్ ఖన్నాం సాహెబ్ పాల్గొని రంజాన్ మాసాన్ని మరియు రంజాన్ పండుగను ఎంతో భక్తి శ్రద్ధలతో చేస్తారని అటువంటి పండగకు హిందూ, క్రిస్టియన్ ముస్లింలు సోదర భావాన్ని ప్రదర్శించే విధంగా ఆత్మీయంగా ఆత్మీయ ఇఫ్తార్ విందును ఏర్పాటు చేయడం జరిగిందని పరమత సహనాన్ని పాటిస్తూ ఉంటేనే గ్రామం, దేశం కూడా సంపూర్ణంగా అభివృద్ధి చెందుతుందని వారు అన్నారు
ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు నరెడ్ల వెంకటరెడ్డి చేబ్రోలు కృష్ణ ,వాసిరెడ్డి రవికుమార్,నల్లమల బాబురావు వాసిరెడ్డి వెంకటరావు సత్య సూర్యదేవర వెంకటేశ్వరరావు ఉప సర్పంచ్ సుంకర రామారావు, మండల యువజన ఉపాధ్యక్షులు సాలిక సురేష్, బోల్లెద్దు రాజేంద్రరావిరాలసత్యనారాయణ,కాశీబోయిన శేషకుమార్ బొబ్బిళ్ళ వీర వెంకయ్య మేడేపల్లి భవాని శివకృష్ణ షేక్ బికార్ సాహెబ్ వేల్పుల సత్యనారాయణ వేల్పుల సాంబయ్య కాశి బోయిన నరసింహారావు మాధవరావుయువజన కాంగ్రెస్ నాయకులు వేల్పుల ప్రవీణ్ వేల్పుల పింగళి బసివిరెడ్డి మాజీ సర్పంచ్ తమ్మ వెంకటరెడ్డి మరో మాజీ సర్పంచ్ లింగ పోగు సీతా కుమారి, బాలస్వామి మల్లారెడ్డి కుదుముల రామిరెడ్డి, కోటేరు పంచమారెడ్డి పింగళి, రామిరెడ్డి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## భట్టి విక్రమార్క చారిత్రాత్మక పీపుల్స్ మార్చ్
# పాదయాత్రకు మూడేళ్లు



**సంబరాలు చేసుకున్న కాంగ్రెస్ శ్రేణులు**
**మధిర, మార్చి 16( వుదయం ప్రతినిధి):**
తెలంగాణ ఉప ముఖ్యమంత్రి ఆర్థిక విద్యుత్ శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలో తీసుకురావడం కోసం పీపుల్స్ మార్చ్ పాదయాత్ర పేరుతో 109 రోజులు పాదయాత్ర చేసి నేటికీ మూడు సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా మధిర పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు కాంగ్రెస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిరియాల వెంకటరమణ గుప్తా మాట్లాడుతూ 2023 మార్చి 16న ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గంలోని బజారహత్నూర్ మండలం పిప్పిరి గ్రామం నుంచి సీఎల్పీ నాయకుడిగా ప్రారంభించిన పాదయాత్ర,ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు 1364 కిలోమీటర్లు సాగింది.ఈ ప్రయాణం కాంగ్రెస్ పార్టీపై నమ్మకం,విశ్వాసం, 1భరోసా పెంచి తెలంగాణలో ప్రజల ప్రభుత్వం ఏర్పడేందుకు మార్గం సుగమం చేసింది అన్నారు పాదయాత్రలో ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలు, సమస్యలు ప్రత్యక్షంగా చూసిన సందర్భంలో ఇచ్చిన హామీలే నేడు సుపరిపాలనకు తొలి అడుగులుగా మారాయి అన్నారు.
ఈ రోజు ప్రజల ఆశీస్సులతో ప్రజా ప్రభుత్వం కొలువుదీరింది. నాడు పాదయాత్రలో ఏ కష్టాలనైతే కళ్లారా చూశారో,ఏ సమస్యలనైతే డైరీలో రాసుకున్నారో వాటన్నింటికీ పరిష్కారం చూపడమే నేడు భట్టి గారి ఏకైక లక్ష్యం.మన వనరులు మనకే దక్కాలి, మన ఆదాయం మన పేదలకే చేరాలి.తెలంగాణను ప్రపంచంతో పోటీ పడేలా తీర్చిదిద్దుతూనే, అట్టడుగున ఉన్న ప్రతి మనిషికి సంక్షేమ ఫలాలు అందించటం కోసమే భట్టి విక్రమార్క కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మధిర మున్సిపాలిటీ చైర్మన్ సామినేని సుజాత, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు,మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్,మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కోన ధని కుమార్, మున్సిపాలిటీ కౌన్సిలర్లు,గ్రామ సర్పంచులు,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పలు కార్యక్రమాలలో బి.ఆర్.ఎ.స్ నేత



**దమ్మపేట మార్చి 16 (వుదయం ప్రతినిధి):**
అశ్వరావుపేట మండలం తిరుమలకుంట గ్రామం లో గెడ్డం పుల్లారావు,లక్ష్మీకాంత దంపతుల కుమారుడు వెంకటసత్యనారాయణ మాధవిల వివాహము నికి హాజరు అయ్యి వధువరులను ,ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసి అన్నపురెడ్డిపల్లి మండలం మర్రిగూడెం గ్రామం లో పెద్దారపు వెంకటేశ్వరరావు దశదిన కర్మలో పాల్గోని చిత్రపటానికి పుష్పాంజలి ఘటించిన జిల్లా, బి,ఆర్,ఎస్,పార్టీ నాయకులు సోయం వీరభద్రం .ఈ కార్యక్రమం లో అశ్వరావు పేట నియోజకవర్గం మండల అధ్యక్షులు జుజ్జూరి వెంకన్నబాబు,పానుగంటి చెన్నారావు,లక్ష్మణ రావు మాడి ముత్యాలరావు,
పానుగంటి సాయి,చింధిరాలా శ్రీకాంత్, మడకం.ముత్యాలరావు,బొల్లుకొండ చెన్నారావు,జుజ్జురి సత్యనారాయణ, కొనకళ్ల శ్రీనివాసరావు, పెద్దారపు నాగరాజు,పెంట్లాం సర్పంచ్ కారం శివ,పెంకి వెంకటేశ్వర్లు,ఎలికే శ్రీను,సున్నం.రామలక్ష్మయ్య కురపాటి నరేష్, బత్తుల చెన్నారావు పలువురు పాల్గొన్నారు

## యుద్ధం ఆపాలని ఐక్యరాజ్యసమితికి
# లేఖలు రాసిన తేజ విద్యాలయ విద్యార్థులు



**కోదాడ మార్చి 16(వుదయం):**
కోదాడ పట్టణం లోని స్తానిక తేజ విద్యాలయానికి చెందిన 182 మంది విద్యార్థులు అమెరికా, ఇజ్రాయెల్ కలిసి ఇరాన్‌పై కొనసాగిస్తున్న యుద్ధాన్ని ఆపించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రెస్‌కు లేఖలు రాశారు.యుద్ధం కారణంగా సామాన్య ప్రజలు, ముఖ్యంగా చిన్నారులు ప్రాణాలు కోల్పోవడం, అనేక మంది వికలాంగులుగా మారడం, లక్షలాది మంది నిరాశ్రయులుగా మారడం జరుగుతోందని విద్యార్థులు తమ లేఖల్లో పేర్కొన్నారు. యుద్ధ ప్రభావం భారతదేశంపై కూడా పడుతుందని, ముఖ్యంగా గ్యాస్ మరియు ఇంధన వనరుల కొరత ఏర్పడి నిత్యావసర వస్తువుల ధరలు పెరిగే అవకాశం ఉందని వారు తెలిపారు.క్రూడ్ ఆయిల్ వనరులపై క్షిపణులతో దాడులు జరగడం వల్ల పర్యావరణానికి తీవ్రమైన ప్రమాదం ఏర్పడుతుందని పేర్కొంటూ, వెంటనే యుద్ధాన్ని ఆపి చర్చల ద్వారా సమస్యను సామరస్యంగా పరిష్కరించుకోవాలని విద్యార్థులు విజ్ఞప్తిచేశారు. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతల కారణంగా భారతదేశం నుండి ఉపాధి కోసం వెళ్లిన లక్షలాది మంది భారతీయులు ఇబ్బందులు పడుతున్నారని, వారిని సురక్షితంగా భారత్‌కు రప్పించాలని కూడా లేఖల్లో కోరారు.తేజ విద్యాలయంలో ప్రతి వారం నిర్వహించే సృజనాత్మక రచనా కార్యక్రమంలో భాగంగా ఈసారి యుద్ధ వ్యతిరేక అంశంపై లేఖారచనను నిర్వహించారు.విద్యార్థులు ఐక్యరాజ్య సమితి సెక్రటరీ జనరల్‌ను ఉద్దేశించి న్యూఢిల్లీ లోని భారత కార్యాలయానికి పోస్టుకార్డుల ద్వారా లేఖలు పంపించారు.ఈ కార్యక్రమంలో 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులు పాల్గొన్నారు.అకడమిక్సహాయకులు జోస్ సామ్యూల్,ఆంగ్లఉపాధ్యాయుడు మహ్మద్ ఆరిఫ్ ఈ లేఖారచన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమం ద్వారా విద్యార్థులకు యుద్ధం వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన పెరుగుతుందని, భవిష్యత్తులో వారు శాంతిని కోరుకునే భావనతో ముందుకు సాగుతారని ప్రిన్సిపాల్ రమాదేవి తెలిపారు. ఆమె విద్యార్థులను అభినందించారు.

# ఇళ్ల స్థలాలకై జర్నలిస్టుల రిలే నిరాహార దీక్షలు




**సీనియర్ జర్నలిస్టుల మద్దతు**
**జర్నలిస్టులకు ఇచ్చిన హామీని అమలు చేయాలి**
**- ఖమ్మం ప్రెస్ క్లబ్లో రిలే నిరాహార దీక్షలు ప్రారంభం**
**ఖమ్మం, వుదయం బ్యూరో మార్చి 16 :**
జర్నలిస్టులకు వెంటనే ఇళ్ల స్థలాలు కేటాయించాలని ఖమ్మం జర్నలిస్టులు కొరకొప్పుల రాంబాబు, టిఎస్ చక్రవర్తి లు ప్రభుత్వాన్ని కోరారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాలకై ఖమ్మం ప్రెస్ క్లబ్లో సోమవారం రిలే నిరాహార దీక్షలు ఉదయం 10 గంటలకు ప్రారంభించి సాయంత్రం 5గంటకు ముగించారు. తిరిగి మంగళవారం ఉదయం 10 గంటలకు రిలే నిరాహారదీక్ష ప్రారంభం అవుతుందని తెలిపారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు కొరకొప్పుల రాంబాబు, టిఎస్ చక్రవర్తి లు మాట్లాడుతూ.. ఖమ్మం జర్నలిస్టులకు కేటాయించబడిన 23.02 ఎకరాల భూమిని సొసైటీలో సభ్యత్వం కలిగిన 320 మంది జర్నలిస్టులకు 200 గజాల చొప్పున వెంటనే అప్పగించాలని డిమాండ్ చేశారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో సోమవారం చేపట్టిన రిలే నిరాహార దీక్షకు పలువురు సీనియర్ జర్నలిస్టులు ప్రజా సంఘాల నాయకులు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ప్రజా సంక్షేమానికి పాటుపడే జర్నలిస్టులకు వెంటనే ఇళ్ల స్థలాలు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. జర్నలిస్టుల చేత లబ్ధి చేకూరే అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, మేధావులు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగ, ఉపాధ్యాయ, విద్యార్థి, కార్మిక, మహిళా సంఘాలు, స్వచ్ఛంద సేవా సంస్థలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి జర్నలిస్టులకు మద్దతు పలకాలని పిలుపునిచ్చారు. సంఘీభావం తెలిపిన వారిలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు పాలకుర్తి కృష్ణ, పూలే అంబేద్కర్ యువజన సంఘం నాయకులు దామాల సత్యనారాయణ, ఉద్యమ కారుల ఆకాంక్ష వేదిక బట్టు రాజేందర్ నాయక్, డెస్క్ జర్నలిస్ట్ నాయకులు కేతిరెడ్డి అచ్చిరెడ్డి, సీనియర్ జర్నలిస్టులు కట్టెకోల చిన్న నర్సయ్య, పసుపులేటి సత్యనారాయణ, అమరవరపు కోటేశ్వరరావు, ఉపేందర్, భద్రయ్య, ఉత్కంఠం శ్రీనివాస్, బండి కుమార్, సామ్రాట్ గుప్త, పులి శ్రీనివాస్, ప్రభాకర్ రెడ్డి, కూరపాటి నరేష్, కిరా9 రమేష్, డాక్టర్ లింగయ్య, డాక్టర్ చిన్ని, మంద వెంకటేశ్వర్లు, పెంటి వెంకటేశ్వర్లు, నవాజీవన ప్రియా, బిక్షం, పాస్ట్ న్యూస్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# యుద్ధం వద్దు శాంతి ముద్దు




**యుద్ధోన్మాదం నశించాలి ప్రపంచ శాంతి వర్ధిల్లాలి...**
**కోదాడలో విశ్రాంత ఉద్యోగుల నిరసన**
**కోదాడ మార్చి 16(వుదయం):**
ఇజ్రాయెల్, అమెరికా, ఇరాన్ మధ్య జరుగుతున్న యుద్ధాన్ని నిరసిస్తూ తెలంగాణ ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సోమవారం భారీ శాంతి ర్యాలీ నిర్వహించారు. పెన్షనర్ల భవన్ నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ బస్టాండ్ సెంటర్ వరకు సాగింది. అక్కడ ఉన్న గాంధీ, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రావిళ్ళ సీతారామయ్య మాట్లాడుతూ యుద్ధం వల్ల ఎంతోమంది అమాయకులు ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా రోజురోజుకు నిత్యావసర వస్తువుల ధరలు పెరగడమే కాకుండా, పెట్రోల్, గ్యాస్ కొరత ఏర్పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రపంచం వసుధైక కుటుంబంలా వర్ధిల్లాలని, యుద్ధాన్ని ఆపి శాంతిని నెలకొల్పాలని కోరారు.
ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బొల్లు రాంబాబు, కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి రఘువర ప్రసాద్, ఆర్థిక కార్యదర్శి తమ్మనబోయిన వీరబాబు, అసోసియేట్ అధ్యక్షులు వి జానయ్య, ఉపాధ్యక్షులు గులాం ఎస్దాని, భ్రమరాంబ, హాజీనాయక్, భూపాల్ రెడ్డి, బాలేమియా, మణి రామ్, తదితర కార్యవర్గ సభ్యులు పెన్షనర్లు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నాయకుని పరామర్శించిన ప్రసన్న రాజ్



**నకిరేకల్‌శామార్చి 16 (వుదయం ప్రతినిధి):**
గౌరారం మండలం మాదవరం కలాన్ గ్రామానికి చెందిన తన సమీప బి ఆర్ ఎస్ నాయకులు మామిడి రమేష్ మాతృమూర్తి అయిన మామిడి మంగమ్మ అనారోగ్యంతో సోమవారం మృతి చెందగా వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబసభ్యులను పరామర్శించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నలగాటి ప్రసన్న రాజ్ మాజీ సర్పంచ్ మామిడి సర్వయ్య వారితో పాటు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు యాతాకుల సోమయ్య చెరుకు వెంకటాద్రి వంటేపాక సుందర్ చౌగొని శంకర్, చింత మళ్ళ శ్రీనివాస్, కందాల శ్రీనివాస్ రెడ్డి, సోషల్ మీడియా మండలం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## స్టేట్ లెవెల్ కరాటే ఛాంపియన్‌షిప్‌లో
# విద్యార్థులకు పతకాలు



**కోదాడ మార్చి 16(వుదయం):**
ఖమ్మం జిల్లాలోని ఎంబీ గార్డెన్‌లో ఆదివారం నిర్వహించిన తెలంగాణ-ఏపీ స్టేట్ లెవెల్ కరాటే ఛాంపియన్‌షిప్‌లో సూర్యాపేట జిల్లా కోదాడకు చెందిన కరాటే మాస్టర్ సుల్తానీ వెంకటేశ్వర్లు శిక్షణ పొందుతున్న విద్యార్థులు ప్రతిభ చాటారు. ఈ పోటీల్లో పాల్గొన్న వారు మొత్తం 3 గోల్డ్ మెడల్స్, 2 సిల్వర్ మెడల్స్ సాధించినట్లు కరాటే మాస్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు.ఈ సందర్భంగా కోదాడ మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని ప్రమీలా విజేత విద్యార్థులను శాలువాలతో సన్మానించి అభినందించారు.మహిళలు చిన్న వయస్సు నుంచే కరాటే వంటి మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడం వల్ల ఆత్మరక్షణతో పాటు శారీరకంగా, మానసికంగా దృఢంగా మారుతారని ఆమె తెలిపారు. అలాగే కరాటేలో సాధించిన సర్టిఫికెట్లు విద్యలో స్పోర్ట్స్ కోటా ద్వారా ఉన్నత చదువులు, ఉద్యోగ అవకాశాలకు కూడా ఉపయోగపడతాయని పేర్కొన్నారు.
కోదాడ ప్రాంతానికి చెందిన విద్యార్థులు ఎస్‌జీఎఫ్ఐ, సీఎం కప్ వంటి పోటీల్లో కూడా మంచి ఫలితాలు సాధించేలా కరాటే మాస్టర్ వెంకటేశ్వర్లు శిక్షణ ఇస్తున్నారని ఆమె తెలిపారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చలివేంద్రం ప్రారంభం



**కామారెడ్డి, ఉదయం:**

విద్యార్థుల దాహార్తిని తీర్చడమే లక్ష్యంగా ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాల కామారెడ్డిలో పెరుగుతున్న వేసవి తాపాన్ని దృష్టిలో ఉంచుకుని, విద్యార్థుల సౌకర్యార్థం అన్ని విభాగాలలో మట్టి కుండలతో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సోమవారం కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. విజయ్ కుమార్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, కళాశాలలో ఇప్పటికే రెండు ఆర్ఓ ప్లాంట్లు అందుబాటులో ఉన్నప్పటికీ, వేసవి దృష్ట్యా విద్యార్థులకు, అధ్యాపకులకు చల్లని నీరు అందించాలనే సంకల్పంతో ఈ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భౌతిక శాస్త్ర అధ్యాపకులు కే. శ్రీనివాస్ ప్రత్యేక సహకారంతో అన్ని విభాగాల్లో ఈ చలి వేంద్రాలను అందుబాటులోకి తెచ్చామని పేర్కొన్నారు.విద్యాబోధనతో పాటు కళాశాల అభివృద్ధి పనుల్లో, సామాజిక బాధ్యతలో అధ్యాపకులు చొరవ చూపడం హర్షించదగిన విషయమని కొనియాడుతూ, శ్రీనివాస్‌ను ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె. కిష్టయ్య, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డా.రాజ్ గంభీరావు, డా.శారద, డా.చంద్రశేఖర్ గౌడ్, ఏ.రాజేందర్, ఏ.శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డిలో రాళ్ల వాన



**కామారెడ్డి, ఉదయం:**

కామారెడ్డి జిల్లా కేంద్రంలోసోమవారం సాయంత్రం ఉరుములు, మెరుపులతో కూడిన రాళ్ల వర్షం కురిసింది. ఒక్కసారిగా రాళ్ల వర్షం కురవడంతో ప్రజలు, వాహనదారులు ఇళ్లలోకి పరుగులు తీశారు. గత పక్షం రోజులుగా ఎండలతో ఉక్కిరిబిక్కిరైనా పట్టణవాసులు సాయంత్రం కురిసిన వడగండ్ల వర్షంతో వాతావరణం చల్లబడి కొంత ఉపశమనం పొందారు.

# నేడు షాది ముబారక్ కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

**మరికల్, ఉదయం**

మరికల్ ధన్వాడ మండల కేంద్రాలలోని నేడు పేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం వర్ణిక రెడ్డి ఆదేశాల మేరకు నారాయణ పేట మార్కెట్ చైర్మన్ శివారెడ్డి మరియు మాజీ జిల్లా అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి షాది ముబారక్ కళ్యాణ్ లక్ష్మి చెక్కులు సూర్యచంద్ర ఫంక్షన్ హాల్లో పంపిణీ చేస్తారు. మరియు హారులైన ప్రతి ఒక్కరు ఉదయం 10 గంటల ప్రాంతాలను ఫంక్షన్ హాల్ కు వచ్చి చెక్కులు తీసుకువెళ్లాలని కాంగ్రెస్ జిల్లా నాయకులు సూర్య మోహన్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన సూచించారు.

# మాధారం- శ్రీ శివపార్వతి సితా రామాంజనేయ దేవాలయ నూతన శ్రీ రామనవమి ఉత్సవ కమిటీ ఎన్నిక




**ఊర్కొండ, ఉదయం**

ఉరుకోండ మండలంలోని మాధారం గ్రామంలోని ప్రాముఖ్య ప్రాచీన దేవాలయం అయిన శివ పార్వతి సీత రామాంజనేయ దేవాలయం సంబంధించిన ఉత్సవాలు కమిటీ ప్రతి ఏటా శ్రీ రామనవమికి బ్రహ్మోత్సవాలు మరియు రాముల వారి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుంది. కావున ఆ సంబరాలకు సంబంధించి ఉత్సవ కమిటీ ని గ్రామస్థుల అందరి అభిప్రయమేరకు చైర్మన్ ఎన్నిక మరియు సభ్యుల నియామక జరిగింది.ఈ కమిటీలో చైర్మన్ గాపాపిశెట్టి చంద్రమోహన్ నీ ఎన్నుకోవడం జరిగింది. సభ్యులుగారా జేశ్వర్ జి.రాముల.రాజేందర్ గౌడ్వీర రెడ్డి.కిష్టయ్య.ఈశ్వరయ్య.ప్రేమ్.హుస్సేన్.రాజు గౌడ్.బోల్గం దివాకర్గౌడ్.శ్రీనివాస్రెడ్డి.మల్లయ్య.నిరంజన్.శంకర్ గౌడ్.గణేష్.శ్రీను. రవీందర్.శ్రీనివాస్వెంకట్ రెడ్డి.నరేష్ను ,రేందర్, నగేష్పే పేరుకొన్న వారిని ఆలయ కమిటీ సభ్యులుగా నియమించడం జరిగింది.

# కొండపాక '108' వాహనాన్ని ఆకస్మికంగా తనిఖీ..

**ఉదయం, కొండపాక**



మార్చి 16సోమవారం రోజు కొండపాక108 వాహనాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు ప్రోగ్రాం మేనేజర్ సంపత్. తనిఖీ లో భాగంగా అంబులెన్సు లో వున్నా పరికరాలను, అత్యవసర సమయంలో అవసరమగు మందులను పరిశీలిస్తూ, బాధితులకు ఎలాంటి సమయాలలో వీటిని ఉపయోగిస్తారు అంటూ మెడికల్ టెక్నీషియన్ మహేందర్ ను ప్రశ్నించి తెలుసుకున్నారు .అనంతరం అంబులెన్సులోవినియోగిస్తున్న రికార్డ్స్ ను చెక్ చేసారు. అత్యవసర సమయంలో బాధితులకు అందించే ప్రాథమిక చికిత్స లో ఎటువంటి తత్సరం లేకుండా మెరుగైన వైద్య చికిత్సలను అందిచలని సిబ్బందికి సూచించారు . అత్యుత్తమ సేవలు అందిస్తున్న కొండపాక "108" సిబ్బందిని ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమం లో మెడికల్ టెక్నీషియన్ మహేందర్, పైలట్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# వీధి కుక్క దాడిలో బాలునికి తీవ్రగాయాలు

## గాయం తీవ్రత అధికమవడంతో చికిత్స నిమిత్తం మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి...

**జన్నారం, ఉదయం**

జన్నారం మండలంలో వీధి కుక్కల దాడి విపరీతంగా పెరిగిపోయిందని పలు గ్రామాల గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వారం రోజుల వ్యవధిలోనే పలువురు చిన్నారులపై కుక్కలు దాడి చేయడంతో ఆయా గ్రామాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. తాజాగా మండలంలోని లింగయ్యపల్లి గ్రామానికి చెందిన యాదగిరి ఆదిత్య (6) పై ఓ పిచ్చి కుక్క సోమవారం దాడి చేయడంతో బాలుడికి తీవ్ర గాయాలు అయ్యాయి. బాలుడు గ్రామంలోని తన ఇంటి ముందు ఆడుకుంటుండగా ఓ కుక్క దాడి చేసి పెదవి, చెంపలను తీవ్రంగా కొరికింది. దీంతో గమనించిన స్థానికులు పరుగున వచ్చి కర్రలతో దాడి చేయగా ఆ కుక్క పారిపోయినట్లు గ్రామస్తులు



తెలిపారు.ఇదిలా ఉండగా వ్యాక్సిన్ కోసం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి వెళుతున్న రోగులకు వ్యాక్సిన్ లభించక మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాల్సి వస్తుంది.దీంతో నిరుపేదలకు సరైన సమయంలో వైద్యం లభించకపోవడంతో పాటు ఆర్థిక భారం తో పాటు సమయం కూడా వృధా అవుతుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బాలున్ని చికిత్స నిమిత్తం మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లినట్లు తల్లిదండ్రులు యాదగిరి గోపాల్, శిరీష విలపిస్తూ తెలిపారు. బాలున్ని మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో ఆ గ్రామ సర్పంచి వనిత– శ్రీనివాస్ పరామర్శించారు.గ్రామంలో ఉన్న పిచ్చి కుక్కలను నుండి తమను రక్షించాలని గ్రామస్తులు అధికారులను వేడుకున్నారు. ప్రభుత్వ వైద్యురాలు డాక్టర్ ఉమా శ్రీ వివరణ.. ఈ విషయంపై ప్రభుత్వ వైద్యురాలు డాక్టర్ ఉమా శ్రీ ని చరవాణి ద్వారా వివరణ కోరగా మండలంలో కోతులు కుక్కల దాడి విపరీతంగా పెరిగి పోయిందని దీంతో వ్యాక్సిన్ కోసం రోగులు అధిక సంఖ్యలో వస్తున్నారని అయినప్పటికీ వ్యాక్సిన్ ను అందుబాటులో ఉంచే ప్రయత్నం చేస్తున్నామని రోజురోజుకు కోతులు, కుక్కల కాటుకు రోగుల సంఖ్య అధికమవడంతో వ్యాక్సిన్ సరిపోవడం లేదని తెలిపారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

## క్షత్రియ సమాజ్ మహిళా మండలి రాష్ట్ర అధ్యక్షురాలు మీనాక్షిదోండి..

**ఆర్మూర్, ఉదయం:**

క్షత్రియ మహిళలు చదువుతోపాటు అన్ని రంగాలలో రాణించి తమ ప్రతిభను కనబరచాలని క్షత్రియ సమాజ్ మహిళా మండలి రాష్ట్ర అధ్యక్షురాలు మీనాక్షిదోండి అన్నారు. ఆర్మూర్ పట్టణంలోని క్షత్రియ కల్యాణ మండపములో ఆర్మూర్ క్షత్రియ సమాజ్ వారి సౌజన్యముతో ఆర్మూర్ క్షత్రియ సమాజ్ మహిళా మండలి గ్రూప్స్ ఆధ్వర్యములో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరై ఆమె మాట్లాడుతూ క్షత్రియ సమాజ్ లో మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ప్రోత్సహిస్తున్నారని, సమాజంలో మహిళల పాత్ర చాలా ప్రాధాన్యత కలిగి వుందని అన్నారు. క్షత్రియ మహిళా గ్రూప్స్ సమన్వయ కర్తలు సంగీతా ఖాందేష్, స్వాతి ఘటడి సమన్వయం చేశారు. మహిళలందరూ సమాజ్ సాంప్రదాయ, ఆచారాలు పద్దతుల గురించి చర్చించారు. సాంస్కృతిక



కార్యక్రమాలు, ఆటల పోటీలు అందరిని అలరించాయి. ఆర్మూర్ తో పాటు నిజామాబాద్, నిర్మల్, కోరుట్ల, జగిత్యాల్ కు చెందిన 300 మంది మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమములో ఆర్మూర్ క్షత్రియ సమాజ్ అధ్యక్షులు బచ్చేవాల్ రెడ్డి ప్రకాష్, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ పండిత్ వినీత పవన్, క్షత్రియ ప్రాంతీయ సమాజ్ మహిళా మండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విశ్వనాథ్ దీపారాణి, రాష్ట్ర మహిళా మండలి ఉపాధ్యక్షులు, న్యాయవాది, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ సంగీతాఖాందేష్, గోరఖ్ స్వరూప, కోశాధికారి టంక్ కస్తూరి, సంయుక్త కార్యదర్శి సీతాఅనిత, ఆర్మూర్ క్షత్రియ సమాజ్ ఉపాధ్యక్షులు జెస్సు ఆనంద్, కౌన్సిలర్లు దొండి కవిత, బారాడ్ గంగామణి, రాష్ట్ర మహిళా మండలి సభ్యులు ఘటడి స్వాతి, సుధ, రాజా సులోచన, బోచ్కర్ వీణ ఆర్మూర్ క్షత్రియ సమాజ్ మహిళా మండలి సభ్యులు డీజే సులోచన, హజారీ అనసూయ, యువజన సమాజ్ అధ్యక్షులు సాత్పూతే సంతోష్, దుమాని నీరజ్, మహిళా మండలి గ్రూప్ సభ్యులు డీజే శాంతి, అల్జాపూర్ చంద్రకళ, డీజే యశోద, వైద్య కవిత, గుజరాతి శ్రీలక్ష్మి, డీజే లత, గుజరాతి గీత, దొండి సునీత, బొచ్కర్ ప్రమీల, బోచ్కర్సునీత, పడాల్ మంజుల, గటడి జయశ్రీ, పూర్ణిమ, పోహర్ విద్యారాణి, జుగ్గే ప్రమీల, వివిధ గ్రామ సమాజ్ ల నుంచి వచ్చిన సమాజ్ అధ్యక్ష కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు, మహిళా మండలి సభ్యులు పాల్గొన్నారు.

# పెళ్లి పత్రికల పేరుతో ఇంట్లోకి వచ్చి బంగారు గొలుసు దోపిడీ పెర్కిట్‌లో ఘటన

## పోలీసులకు ఫిర్యాదు చేసిన కుటుంబ సభ్యులు

**ఆర్మూర్, ఉదయం:**

నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ పట్టణంలోని పెర్కిట్ గ్రామంలో పెళ్లి పత్రికల పేరుతో ఇంట్లోకి వచ్చిన ఓ గుర్తుతెలియని మహిళ గృహిణి మెడలో ఉన్న బంగారు గొలుసును దోచుకెళ్లిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.బాధిత కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం, పెర్కిట్ గ్రామానికి చెందిన పెంట చంద్రశేఖర్ – గీత దంపతులు నివాసం ఉంటున్నారు. శనివారం సాయంత్రం ఇంట్లో గీత ఒక్కరే ఉన్న సమయంలో చేతిలో పెళ్లిపత్రికలు పట్టుకుని ఓ గుర్తు తెలియని మహిళ వారి ఇంటి వద్దకు వచ్చింది. ఇంట్లో ఎవరైనా ఉన్నారా



అని అడగడంతో గీత తలుపు తెరిచింది. ఈ సమయంలో పెళ్లి పత్రిక ఇస్తున్నట్లు నటించిన ఆ మహిళ, అకస్మాత్తుగా గీత తలపై బలంగా కొట్టడంతో ఆమె స్పృహ కోల్పోయింది. అనంతరం గీత మెడలో ఉన్న సుమారు మూడున్నర తులాల బంగారు గొలుసును తీసుకుని అక్కడి నుంచి పరారైంది.కొద్దిసేపటి తర్వాత ఇంటికి వచ్చిన భర్త చంద్రశేఖర్, స్పృహ కోల్పోయి ఉన్న భార్యను గమనించి వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. చికిత్స అనంతరం స్పృహలోకి వచ్చిన గీత తన మెడలోని బంగారు గొలుసును గుర్తుతెలియని మహిళ దొంగిలించిందని కుటుంబ సభ్యులకు తెలిపింది.ఈ ఘటనపై బాధితులు ఆదివారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.ఇలాంటి ఘటనల నేపథ్యంలో గుర్తుతెలియని వ్యక్తులు ఇంటి వద్దకు వస్తే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బాధితులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ప్రజలు ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ తమ ప్రాణాలను కాపాడుకోవాలి- సీఐ ప్రవీణ్ కుమార్

**పెద్దపల్లి, ఉదయం**

గ్రామీణ ప్రజల్లో చట్టాలపై అవగాహన పెంపొందించి నేరాలను నివారించేందుకు పెద్దపల్లి రూరల్ ఎస్ఐ మల్లేశ్ ఆధ్వర్యంలో రాంపల్లి గ్రామంలో సైబర్ మోసాలు,రోడ్డు భద్రత , రాష్ & నెగ్లిజెంట్ డ్రైవింగ్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.సీఐ మాట్లాడుతూ ప్రజలు పోలీసులతో సహకరిస్తూ చట్టాలను పాటిస్తే నేరాలను సమర్థవంతంగా తగ్గించవచ్చని తెలిపారు.గ్రామస్థులకు సైబర్ నేరాల నుండి ఎలా జాగ్రత్తపడాలి, అనుమానాస్పద ఫోన్ కాల్స్,ఓటీపీలు, లింకులు ఇతరులతో పంచుకోకూడదని వివరించారు.అదే విధంగా రోడ్డు భద్రతా నియమాలు పాటించడం,హెల్మెట్ వినియోగం,అతివేగం , నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రమాదాలపై అవగాహన కల్పించారు.ప్రజలు ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ తమ ప్రాణాలను కాపాడుకోవాలని సూచించారు.గ్రామంలో మద్యపానం నిషేధం అమలు చేయాలని,బెల్ట్ షాపులు నిర్వహించకూడదని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని ఏకగ్రీవంగా తీర్మానం చేశారు.గ్రామ అభివృద్ధి మరియు ఆరోగ్యకరమైన వాతావరణం కోసం తీసుకున్న ఈ నిర్ణయాన్ని పోలీసులు అభినందించారు.రాంపల్లి గ్రామాన్ని ఆదర్శంగా తీసుకొని మిగతా గ్రామాలు కూడా మద్యపాన నిషేధం అమలు చేయడంతో పాటు ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని సీఐ కోరారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి రూరల్ ఎస్ఐ మల్లేశ్ ఆధ్వర్యంలో పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్, పెద్దపల్లి ఎంపీడీఓ, పీహెచ్‌సీ డాక్టర్, పోలీస్ సిబ్బంది మరియు సుమారు 200 మంది గ్రామస్థులు పాల్గొన్నారు.

# మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవంలో పాల్గొన్న చిట్టి దేవేందర్ రెడ్డి

**ఉదయం, కొండపాక**



మార్చి 16 మండల పరిధిలోని బందారం గ్రామంలో నూతనంగా నిర్మించిన చౌడాలమ్మ, మల్లికార్జున స్వామి విగ్రహ ప్రతిష్టలు ఘనంగా జరుగుతున్నవిషయం తెలిసిందే. ఇందులో భాగంగా సోమవారం రోజు మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవం జరగగా ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసిబి మాజీచైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపి తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ కొలుపుల గంగాధర్, మార్కెట్కమిటీ వైస్ చైర్మన్ బట్ట పరశురాములు పాల్గొన్నారు.

# మార్గదర్శి విద్యాలయంలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

**మక్తల్, ఉదయం**




నారాయణపేట జిల్లా కృష్ణా మండలంలోని గుడేబల్లూరు గ్రామంలోని మార్గదర్శి విద్యాలయంలో సోమవారం విద్యార్థులు ఉపాధ్యాయులుగా బాధ్యతలు చేపట్టి ఒకరోజు విద్యార్థులకు పాఠాలు బోధించి స్వయం పరిపాలన దినోత్సవంను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ గా సి. మాధురి, డీఈఓ గా శివశంకర్, డిప్యూటీడీవో నవీన్, ఎంఈఓ గా సుస్మిత, ప్రధానోపాధ్యాయులుగా శివకుమార్, పాఠశాల కరస్పాండెంట్ నితిన్, పి ఈ టి గా జనార్దన్, జయ ప్రకాష్, జై కృష్ణ, విష్ణువర్ధన్ ,తిరుమలేష్, తారక్ ,పవన్ కుమార్ ,రాజేశ్వరి ,రాధిక, అంకిత ,భ్రమరాంబిక, సురేఖ, మహేశ్వరి ,భూమిక, త్రివేణి, ఉపాధ్యాయులుగా బాధ్యతలు నిర్వహించారు. స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు పాఠాలుబోధించిన విద్యార్థులకు పాఠశాల తరఫున బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ డి నరసింహులు, మేనేజ్మెంట్ అధ్యక్షులు జి ప్రహ్లాద రెడ్డి, పేరెంట్స్ కమిటీ అధ్యక్షులు పూజారి లక్ష్మణ్, మాగనూరు మార్గదర్శిపాఠశాల ప్రిన్సిపాల్ వరప్రసాద్ రెడ్డి, గుడేబల్లూరు పాఠశాల ప్రిన్సిపాల్ భీమ్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ శ్రీలత, చైత్ర మేడం, నవీన్ కుమార్ రెడ్డి, లక్ష్మణ్, ఊర్మిళ, భవాని, రేణుక, వర్ష, నికిత, మహేశ్వరి, విద్యార్థులు, విద్యార్థులు తల్లిదండ్రులు,తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ ఫీజులను విడుదల చేయాలని కోరుతూ టిఎల్ఎఫ్ ఆధ్వర్యంలో వినతిపత్రం



**కామారెడ్డి, ఉదయం:**

తెలంగాణ లెక్చరర్ల ఫోరం టిఎల్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలను విడుదల చేయాలని కోరుతూ ప్రజావాణిలో వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా టిఎల్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ బాలు మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా 8 వేల కోట్ల రూపాయల ఫీజు బకాయిలు పెండింగులో ఉండడం వలన వివిధ కళాశాలలో పని చేస్తున్న అధ్యాపకులు వేతనాలు సరిగా పొందక తీవ్ర ఇబ్బందులకు ఎదుర్కోవడం జరుగుతుందని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి పెండింగ్ ఫీజు బకాయిలను విడుదల చేసి అధ్యాపకులకు, విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. టిఆర్ఎస్ ప్రభుత్వం అనుసరించిన విధానాలనే కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తుందని, ఈ ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్న గతంలో చెప్పినట్లుగా పెండింగ్ బకాయిలను విడుదల చేసి చిత్తశుద్ధిని చాటుకోవాలని అన్నారు. ఫీజు బకాయిలను విడుదల చేయకపోతే రాబోయే రోజుల్లో అధ్యాపకులు అందరం కలిసి చాక్ డౌన్ నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సురేష్, బాల్ రెడ్డి, ప్రభాకర్, మురళి, నరేష్ కుమార్, మోహన్, భాస్కర్, మహిపాల్, సయ్యద్, శ్రీనివాస్, అఖిల్, సతీష్ కుమార్, రాజేష్, అంజయ్య, నర్సింలు, దేవరాజ్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# కామారెడ్డి మున్సిపాలిటీలో ఏసీబీ సోదాల కలకలం..




**కామారెడ్డి, ఉదయం:**

కామారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో ఏసీబీ అధికారుల సోదాలు కలకలం రేపాయి. కార్యాలయానికి చేరుకున్న అధికారులు సోదాలు ప్రారంభించారు. కామారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో ఏసీబీ అధికారుల సోదాలు కలకలం రేపాయి. ఉదయం 10 గంటలకే మున్సిపల్ కార్యాలయానికి చేరుకున్న అధికారులు ఒక్కసారిగా కార్యాలయంలోకి చేరుకుని సోదాలు ప్రారంభించారు. దాంతో అధికారుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. గత కొన్నేళ్లుగా కామారెడ్డి మున్సిపాలిటీపై భారీగా అవినీతి ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రతి పనికి డబ్బులు తీసుకోకుండా చేయడం లేదన్న ఆరోపణలున్నాయి. ఈ నేపథ్యంలో ఏసీబీ అధికారులకు పలువురు ఫిర్యాదు చేసినట్లుగా తెలుస్తోంది. దాంతో ఏసీబీ అధికారులు కార్యాలయంలోని అన్ని శాఖలకు సంబంధించిన రికార్డులు తనిఖీ చేస్తున్నట్లుగా తెలుస్తోంది. మున్సిపల్ కార్యాలయంలో ఏసీబీ సోదాల నేపథ్యంలో అధికారులు ఆందోళన చెందుతున్నట్లుగా తెలుస్తోంది. రికార్డుల తనిఖీల్లో ఎలాంటి విషయాలు భయటపడతాయోనని ఆందోళనకు గురవుతున్నారు. అటు రాజకీయ నాయకులు సైతం ఆందోళనకు గురవుతున్నట్లుగా తెలుస్తోంది. కార్యాలయంలో ఏం జరుగుతోంది అని పలువురికి ఫోన్లు చేసి సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నట్లుగా సమాచారం.

# ప్రయాణికుల దాహార్తి చేర్చేందుకు అంబలి కేంద్రం ప్రారంభం ఉప్పల ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్




**ఉదయం**

ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ మరియు ఆర్యవైశ్య మహా సభ ఆధ్వర్యంలో కల్వకుర్తి ప్రయాణికుల ప్రాంగణం వద్ద అంబలి కేంద్రము మరియు చలివేంద్రము లను సోమవారం బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ప్రారంభించారు.ఈ సంద ర్భంగా ఉప్పల వెంకటేష్ మాట్లాడుతూ వేసవి కాలంలో దూర ప్రాంతాల నుండి వచ్చే ప్రయాణికులకు వారి దాహార్తిని తీర్చడం కోసం అంబలి కేంద్రం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాపిశెట్టి రాము, గంప వెంకటేష్, గంధం ప్రసాద్, దాచేపల్లి శ్రీనివాసులు, సూర్యప్రకాష్ రావు, భావండ్ల మధు, మనోహర్ రెడ్డి దారమోని గణేష్, పూరి రమేష్, సుశీల, ఈశ్వరయ్య, వెంకటయ్య, వెంకటేష్, పోల నరేష్, శివ, నరసింహ, శ్రీనివాసులు, వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, కల్వకుర్తి మున్సిపల్ కౌన్సిలర్లు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు,వార్డుసభ్యులు, బిఆర్ఎస్ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి



**మరికల్, ఉదయం**

మరికల్ మండల కేంద్రంలోని సోమవారం బీజేపీ మండల అధ్యక్షుడు మంగళ వేణుగోపాల్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నీ వెంటనే నెరవేర్చాలని మరికల్ తహసిల్దార్ రామకోటి వినతి పత్రం సమర్పించారు. అయిని సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు అయినా వృద్ధులకు వికలాంగులకు పింఛన్లు పెంచుతామని ఇంతవరకు పెంచలేదని మరియు మహిళలకు 2500 రూపాయలు సక్రమంగా రైతుబంధు వేయడం లేదని కళ్యాణ లక్ష్మికి తులం బంగారం ఇస్తామని అబద్ధాలు చెప్పి ఇంతవరకు ఇవ్వడం లేదని ఆయన అన్నారు. వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం ఈ హామీలు నెరవేర్చకుంటే ఉద్యమాలు చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మాజీ ఉపసర్పంచ్ శివకుమార్ రాజేష్ మోహన్ రెడ్డి వెంకటేష్ నరేష్ తో పాటు అధిక సంఖ్యలో బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# 22న సిద్దిపేట జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటన

- పకడ్బందీగా ఏర్పాట్లు చేయండి
- నర్మెటలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని ప్రారంభించనున్న సీఎం రేవంత్ రెడ్డి
- మూడు రోజుల పాటు 'రైతు మహోత్సవం'
- 120 స్టాళ్ల ఏర్పాటు
- అధికారులతో సమీక్ష నిర్వహించిన కలెక్టర్ హైమావతి, సీపీ సాధన రష్మీ పెరుమాళ్



**సిద్దిపేట, మార్చి 16 (వుదయం ప్రతినిధి)** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఈనెల 22 (ఆదివారం)న సిద్దిపేట జిల్లాలో పర్యటించనున్నారు. నంగునూరు మండలం నర్మెట గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన 'టీజీ ఆయిల్ ఫెడ్' ఆయిల్ ఫామ్ పరిశ్రమను, అలాగే నూతన జిల్లా జైలు భవనాన్ని ఆయన ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం నర్మెట ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీలో జిల్లా కలెక్టర్ కె. హైమావతి, పోలీస్ కమిషనర్ సాధన రష్మీ పెరుమాళ్ సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి, ఏర్పాట్లపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి పర్యటనను పురస్కరించుకుని మార్చి 20, 21, 22 తేదీలలో ఫ్యాక్టరీ ఆవరణలో భారీ స్థాయిలో 'రైతు మహోత్సవం' నిర్వహించనున్నట్లు తెలిపారు. వ్యవసాయ, ఉద్యానవన, పశుసంవర్ధక శాఖల ఆధ్వర్యంలో 120 స్టాళ్లను ఏర్పాటు చేయాలి. ప్రతిరోజూ 3 నుంచి 5 వేల మంది రైతులు వచ్చే అవకాశం ఉన్నందున తాగునీరు, భోజన వసతి కల్పించాలి. ప్రాంగణంలో పారిశుధ్యం దెబ్బ తినకుండా డీపీఓ పర్యవేక్షణలో నిరంతరం శుభ్రం చేయించాలి. అవసరమైన చోట మెడికల్ క్యాంపులు, తాత్కాలిక టాయిలెట్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా నిర్వహించే బహిరంగ సభకు సుమారు 30 వేల మంది హాజరయ్యే అవకాశం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా నలుమూలల నుండి సుమారు 600 బస్సుల ద్వారా ప్రజలు తరలివచ్చే అవకాశం ఉంది. బస్సుల పార్కింగ్ వద్ద ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి. హెలిప్యాడ్ నిర్మాణం నిబంధనల ప్రకారం ఇంజనీరింగ్ అధికారుల పర్యవేక్షణలో పూర్తి కావాలని సూచించారు. పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ భద్రతాపరంగా ఎటువంటి లోటుపాట్లు ఉండకూడదని స్పష్టం చేశారు. సభా ప్రాంగణంలో నిరంతర నిఘా కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. డ్యూటీలో ఉండే సిబ్బంది అందరూ తప్పనిసరిగా పోలీస్ శాఖ జారీ చేసిన ఐడీ కార్డులు ధరించాలి. ముందస్తు జాగ్రత్తగా అగ్నిమాపక వాహనాలు (ఫైర్ సేఫ్టీ), అంబులెన్సులు సిద్ధంగా ఉంచాలని ఆ దేశించారు. కళాజాత ప్రదర్శనలు, మీడియా ప్రతినిధుల కోసం ప్రత్యేక గ్యాలరీల ఏర్పాటుపై సూచనలు చేశారు. అనంతరం అధికారులు హెలిప్యాడ్, సభా స్థలి, పార్కింగ్ ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీలు కుశాల్కర్, సుభాష్ చంద్రబోస్, ఆర్డీవో సదానందం, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# గ్రామాల భద్రతలో సర్పంచుల పాత్ర కీలకం



- గజ్వేల్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్
- నేరాల నియంత్రణకు ప్రతి గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు తప్పనిసరి
- అక్రమ మద్యం, బెల్ట్ షాపులపై ఉక్కుపాదం
- సర్పంచులతో అవగాహన సదస్సు

**గజ్వేల్, మార్చి 14 (వుదయం ప్రతినిధి)** గ్రామాల అభివృద్ధి ఎంత ముఖ్యమో, శాంతిభద్రతల పరిరక్షణ కూడా అంతే ముఖ్యమని, ఇందులో ప్రజాప్రతినిధుల పాత్ర అత్యంత కీలకమని గజ్వేల్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్ పేర్కొన్నారు. శనివారం స్థానిక గజ్వేల్ పోలీస్ స్టేషన్‌లో మండల పరిధిలోని వివిధ గ్రామాల సర్పంచులతో ఆయన ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రతి గ్రామంలోని ప్రధాన ప్రవేశ మరియు నిష్క్రమణ మార్గాల వద్ద విధిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి. దీనివల్ల అపరిచిత వ్యక్తుల కదలికలను గమనించవచ్చని, ఏదైనా నేరం జరిగినప్పుడు నిందితులను పట్టుకోవడం సులభమవుతుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని యువత హెల్మెట్ లేకుండా ప్రయాణించడం, అతివేగంతో వాహనాలు నడపడం వంటి పనులు చేయకుండా సర్పంచులు అవగాహన కల్పించాలి. గ్రామాల్లో అక్రమంగా నిర్వహిస్తున్న బెల్ట్ షాపులను వెంటనే నిలిపివేయాలని స్పష్టం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పేకాట లేదా ఇతర చట్టవిరుద్ధమైన పనులకు గ్రామాలు వేదిక కాకూడదని, అటువంటి సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల జరిగే ప్రాణ నష్టం పట్ల ప్రజలను నిరంతరం అప్రమత్తం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించండి



- జిల్లా కలెక్టర్ కె. హైమావతి
- నమ్మకంతో వచ్చే బాధితులకు న్యాయం చేయాలి
- అదనపు కలెక్టర్‌తో కలిసి 217 వినతుల స్వీకరణ

**సిద్దిపేట, మార్చి 16 (వుదయం ప్రతినిధి)** ప్రజావాణి కార్యక్రమానికి ప్రజలు తమ సమస్యలు పరిష్కారం అవుతాయనే నమ్మకంతో వస్తారని, వారి దరఖాస్తులను అధికారులు సానుకూల దృక్పథంతో పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్‌తో కలిసి ఆమె బాధితుల నుండి వినతులను స్వీకరించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఈ వేదికను ఆశ్రయిస్తున్నారని పేర్కొన్నారు. అధికారులు ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించి, ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన వారికి వెంటనే న్యాయం జరిగేలా చూడాలనిసూచించారు. ఈ రోజు జరిగిన కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా మొత్తం 217 దరఖాస్తులు అందినట్లు కలెక్టర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి (DRO) నాగ రాజమ్మ, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (AO) రాజ్ కుమార్, వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్సీ యాక్షన్ ప్లాన్ విడుదల

## జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**నారాయ ణ పేట మార్చి 16(వుదయం ప్రతినిధి)** ఎస్.సి. యాక్షన్ ప్లాన్ 2025–26 ను విడుదల చేసినట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ స్పష్టం చేశారు. ఇట్టి యాక్షన్ ప్లాన్ లో బ్యాంకు అనుసంధానంతో ఆర్థిక సహాయ పథకములు రవాణా రంగం పథకం క్రింద ఇవి టూ వీలర్, ఇవి త్రి వీలర్ లు, వ్యవసాయ పథకముల క్రింద సోలార్ యూనివర్సల్ పంప్ కంట్రోల్ లకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాల, మున్సిపాలిటి పరిధి లోని షెడ్యూల్డ్ కులాల అభ్యర్థులు, వ్యవసాయేతర పథకములకు వయస్సు 21 నుండి 50 సం. రాల వరకు వయస్సు,వ్యవసాయ ఆధారిత పథకములకు వయస్సు 21 నుండి 60 సం.రాల వయస్సు కలిగిన వారు ఆన్లైన్ ప్రక్రియ (ఇంటర్ నెట్ / మీసేవా సెంటర్) లలో ఈ నెల 17 నుండి 24 వరకు నమోదు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

ఇట్టి అభ్యర్ధుల యొక్క సంవత్సర ఆదాయం రూ. లక్షా యాభై వేలు గ్రామీణ ప్రాంతాల వారికి, రూ. రెండు లక్షలు పట్టణ ప్రాంతాలైన మున్సిపాలిటి, మున్సిపల్ కార్పొరేషన్, నగర పంచాయతీల ప్రాంతాల వారికి మించకుండా కలిగి ఉండాలన్నారు. అభ్యర్థులు ఆన్లైన్ చేసుకోవటానికి ఆధార్ కార్డ్, రేషన్ కార్డు,ఫుడ్ సెక్యూరిటీ కార్డు, కుల ధృవీకరణ పత్రం (మీసేవ జారీ చేసింది), ఆదాయ ధృవీకరణ పత్రం ( మీసేవ జారీ చేసింది), శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్ (రవాణా రంగం పథకములకు ) ఇవి ద్విచక్ర వాహనాల కోసం ఎస్.సి.వ్యవస్థాపకులు,గిగ్ కార్మికులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందన్నారు. జోమాటో, స్విగ్గి, రాపిడో, ఉబేర్ వంటి క్లెయిమ్ చెయ్యడానికి సంబంధింత సర్టిఫికెట్ సమర్పించాలన్నారు.పట్టాదార్ పాస్ బుక్ (సోలారా పంప్ సెట్ కోసం కనీసం రెండు ఎకరముల భూమి అవసరం), దివ్యాంగులు (సదరం సర్టిఫికెట్), పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు అవసరమవుతాయన్నారు.

# అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ దీపక్ తివారి**





**వికారాబాద్ జిల్లా: వుదయం ప్రతినిధి:** జిల్లా లో లక్ష్యాలకు అనుగుణంగా చేపడుతున్న సి సి రోడ్లు, ఇందిరమ్మ ఇండ్లు, ఎస్ ఎస్ జి భవన , మరియు పాఠశాలల ప్రహరీ గోడల నిర్మాణ ,తదితర అభివృద్ధి పనులు , వేగవంతంగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అధికారులను ఆదేశించారు.

సోమవారము కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలు నుండి అన్ని మండలాల ఎం పి డి ఓ , ఎం పి ఓ లు , పంచాయతి సెక్రటరీ లు, ఏ ఇ, లతో వీడియో కాన్ఫరెన్సు ద్వార జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పురోగతి, 99 రోజులపాటు నిర్వహించే ప్రజా పాలన ప్రగతి నివేదిక అంశాలపై, హౌసింగ్ ,సి సి రోడ్లు, ఎస్ ఎస్ జి బిల్డింగ్స్ , స్కూల్స్ కాంపౌండ్ వాల్స్ నిర్మాణాల పై సంభందిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఇంతకుముందే మంజురైన పనులను వెంటనే పూర్తి చేసి నివేదిక పంపించాలన్నారు. జిల్లాలో మంజూరైన 12866 ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి , 8560 ఇండ్లు గ్రౌండింగ్ చేయబడ్డాయని, మంజూరు అయిన ప్రతి ఇల్లు, గ్రౌండింగ్ అయ్యేలా ,అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఇప్పటికే మంజూరైన కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ తెలిపారు. ముందే మంజూరైన పనులు పూర్తి చేయాలనీ, ఎక్కడెక్కడ అభివృద్ధి పనులు ఇంకా చేపట్టలేదో, అక్కడ విధిగా అభివృద్ధి పనులు చేపట్టాలని అధికారులకు జిల్లా కలెక్టర్ సూచించారు . ప్రతి మండలానికి ఇచ్చిన లక్ష్యం మేరకు అంగన్ వాడి, గ్రామా పంచాయతి బిల్డింగ్ , వి ఎ ఓ బిల్డింగ్ పనులపై దృష్టి సారించి పూర్తి చేసి రిపోర్ట్ సబ్మిట్ చేయాలన్నారు. ఈ సందర్భంగా మండలం వారిగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిర్దేశించిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక యాక్షన్ ప్లాన్ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, జిల్లా పరిషత్ సీఈఓ సుధీర్,డి ఆర్ డి ఓ శ్రీనివాస్,పంచాయతి రాజ్ ఇ ఇ ఉమేష్, జిల్లా పంచాయతీ అధికారి జయసుధ, హౌసింగ్ పీడీ సయ్యద్ మొక్రం బాబా , సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మైనర్లకు వాహనాలు ఇస్తే కఠిన చర్యలు తప్పవు

**టౌన్ సీఐ శివశంకర్, ట్రాఫిక్ ఎస్సై అంజి రెడ్డి**



**కోదాడ:** మైనర్లకు వాహనాలు ఇచ్చే తల్లిదండ్రులపై కఠిన చర్యలు తీసుకుంటామని కోదాడ టౌన్ సి ఐ శివశంకర్ కోదాడ ట్రాఫిక్ ఎస్సై అంజి రెడ్డి హెచ్చరించారు. సోమవారం కోదాడ పట్టణంలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించిన ట్రాఫిక్ పోలీసులు ట్రిపుల్ రైడింగ్ చేస్తూ, లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపుతున్న మైనర్లపై చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా సుమారు 30 వాహనాలను స్వాధీనం చేసుకుని, మైనర్ల తల్లిదండ్రులను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చారు. మైనర్లు వాహనాలు నడపడం ప్రమాదకరమని, ప్రమాదాలు జరిగితే కుటుంబాలకు తీవ్ర నష్టం జరుగుతుందని పోలీసులు సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేసి జరిమానాలు విధిస్తున్నట్లు తెలిపారు. ఇకపై మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ ఎస్సై అంజి రెడ్డి స్పష్టం చేశారు. పట్టణంలో ట్రిపుల్ రైడింగ్, హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపేవారిపై కూడా ప్రత్యేకంగా చర్యలు కొనసాగుతాయని ఆయన తెలిపారు.



# కంది గ్రామంలో సీసీ రోడ్డు పనులకు శ్రీకారం

**కంది వుదయం.** సంగారెడ్డి జిల్లా కంది గ్రామంలో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులను గ్రామ సర్పంచ్ చిన్న సాయి శ్రీరామ్ సోమవారం ప్రారంభించారు. గ్రామ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించేందుకు ఈ రోడ్డు నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ చిన్న సాయి శ్రీరామ్ మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే జగ్గారెడ్డి సహకారంతో మరిన్ని నిధులు తీసుకువచ్చి గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# మోదం కుంట సర్వే చేయించాలని వినతి



**కంది,వుదయం** సంగారెడ్డి జిల్లా కంది మండలంలోని చిమ్నాపూర్ గ్రామ పరిధిలో ఉన్న మోదంకుంటకు సంబంధించిన భూమిని సర్వే చేయించాలని కోరుతూ గ్రామ సర్పంచ్ కృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం కంది తహసీల్దార్ రవికుమార్‌కు వినతి పత్రం సమర్పించారు. చిమ్నాపూర్ గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 161లో ఉన్న మోదంకుంట భూమిని అధికారికంగా సర్వే చేయించాలని కోరారు. ఈ సందర్భంగా సర్పంచ్ కృష్ణ గౌడ్ మాట్లాడుతూ, మోదంకుంటకు సర్వే నిర్వహిస్తే గ్రామానికి భవిష్యత్తులో అనేక విధాలుగా ఉపయోగం ఉంటుందని తెలిపారు. అలాగే గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అధికారులు త్వరితగతిన సర్వే నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డు సభ్యులు గ్రామస్థులు పాల్గొన్నారు.



# పేట జిల్లా నూతన కలెక్టర్‌గా ప్రతీక్ జైన్

**నారాయణపేట టౌన్ మార్చి 16(వుదయం ప్రతినిధి)** నారాయణపేట జిల్లా నూతన కలెక్టర్ గా ప్రతీక్ జైన్ సోమవారం ఇక్కడి కలెక్టరేట్ ఛాంబర్ లో బాధ్యతలు స్వీకరించారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫణీంద్ర రెడ్డి, ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్, ఏవో శ్రీధర్, జిల్లా అధికారులు మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కలు, నోట్ పుస్తకాలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# మంత్రి తుమ్మలతో కొత్తగూడెం జిల్లా కలెక్టర్ భేటీ

- నవమికి భద్రాచలంకు సీఎం రేవంత్ రాక
- సీఎం చేతుల మీదుగా భద్రాద్రి ఆలయ పనులకు శంకుస్థాపన
- ఉగాది నాటికి కొత్తగూడెం– భద్రాద్రి ఆధునీకరణ పనులు పూర్తి
- యాతాలకుంట టన్నెల్ పనులు వేగవంతం
- 50,000 ఎకరాలు సాగులోకి తీసుకురావాలి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చి 16 (వుదయం ప్రతినిధి )** వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ భేటీ అయ్యారు. భద్రాద్రి జిల్లా సమగ్ర అభివృద్ధికి మంత్రి తుమ్మల కీలక దిశానిర్దేశం చేశారు. మంత్రితో జిల్లా కలెక్టర్ భేటీలో పలు కీలక అంశాలు భద్రాద్రి రామాలయ అభివృద్ధి పనుల పునర్నిర్మాణం, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు, సాగునీటి పనులు, భూసేకరణ, రైల్వే లైన్ పనులు, పర్యాటక అభివృద్ధి అంశాలపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా శ్రీరామనవమి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భద్రాచలం పర్యటన నేపథ్యంలో చేపట్టాల్సిన ఏర్పాట్లపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.

శ్రీరామనవమి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భద్రాచలం పర్యటనకు రానున్న నేపథ్యంలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి తుమ్మల సూచించారు. భద్రతా ఏర్పాట్లు, రవాణా, భక్తులకు సౌకర్యాలు, వసతి తదితర అంశాల్లో ఎలాంటి లోపాలు లేకుండా ముందస్తుగా ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. భక్తుల సేవలో ప్రభుత్వం అనే నినాదంతో ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. సకల సౌకర్యాలతో కళ్యాణం వీక్షించేలా ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేపట్టాలని మంత్రి ఆదేశించారు.

**తొలి విడతలో రూ.100 కోట్లతో భద్రాద్రి ఆలయ పనులకు శంకుస్థాపన**

భద్రాచలం ఆలయ అభివృద్ధిలో భాగంగా 300 కోట్లతో పనులకు శ్రీకారం చుట్టాలని ప్రభుత్వం నిర్ణయించిందని తొలి విడతలో సుమారు రూ.100 కోట్ల వ్యయంతో చేపట్టనున్న భద్రాద్రి ప్రాకారం నిర్మాణ పనులకు సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. సీతారామ డిస్ట్రిబ్యూటరీ భూసేకరణ త్వరితగతిన పూర్తి జిల్లాలో సాగునీటి విస్తరణకు కీలకమైన సీతారామ డిస్ట్రిబ్యూటరీ పనులకు అవసరమైన భూసేకరణను త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. భూసేకరణ పూర్తయితే ప్రాజెక్టు పనులు వేగవంతమై రైతులకు త్వరగా ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. ఈ ప్రాజెక్టులో యాతాలకుంట టన్నెల్‌లో మిగిలిన సుమారు 100 మీటర్ల పనులను త్వరగా పూర్తి చేయాలని మంత్రి తుమ్మల సూచించారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే సుమారు 50 వేల ఎకరాల భూమి సాగులోకి వచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు. భద్రాద్రి అభివృద్ధికి కీలకమైన పాండురంగాపురం మల్కానగిరి రైల్వే లైన్‌కు అనుమతి లభించిందని మంత్రి తెలిపారు. ఈ ప్రాజెక్టులో భాగంగా మొదటి దశలో సారపాక వరకు భూ సేకరణ పనులను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అలాగే జిల్లాలో కీలకంగా ఉన్న బిపిఎల్ , హెవీ వాటర్ ప్లాంట్ల, కు కూడా రవాణా సౌకర్యాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు.

**భద్రాచలం జిల్లాలో ఎయిర్‌పోర్ట్‌కు అనుకూల భూమి గుర్తింపు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రెండు చోట్ల విమానాశ్రయాలు నిర్మాణానికి ప్రతిపాదనలు పంపామని అక్కడ ఏర్పోర్ట్ అథారిటీ అప్రాంతాలను తిరస్కరించిందని, భద్రాచలం, కొత్తగూడెం, మధ్య ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి అనుకూలమైన భూమిని గుర్తించాలని మంత్రి కలెక్టర్‌ను ఆదేశించారు. దీనిపై సంబంధిత శాఖలు సమగ్ర అధ్యయనం చేసి నివేదిక సమర్పించాలని సూచించారు. కొత్తగూడెం–భువనగిరి రహదారి పరిధిలో భద్రాద్రి జిల్లాలో ఉన్న పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. ఈ రహదారి అభివృద్ధి వల్ల రవాణా సౌకర్యాలు మెరుగుపడి వ్యాపార కార్యకలాపాలు పెరుగుతాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తున్న ఆయిల్ పామ్ సాగుకు అందిస్తున్న సబ్సిడీలపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని మంత్రి తుమ్మల సూచించారు. ఆయిల్ పామ్ సాగుతో రైతులకు అధిక ఆదాయం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. జిల్లా అభివృద్ధికి సంబంధించిన ఈ కీలక ప్రాజెక్టుల అమలుపై అధికారులతో నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తామని మంత్రి తుమ్మల తెలిపారు.

# ఇఫ్తార్ విందులో టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి



**సంగారెడ్డి వుదయం** సంగారెడ్డి నియోజకవర్గంలో సోమవారం నిర్వహించిన పలు ఇఫ్తార్ విందుల్లో టీజీఐఐసి చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి పాల్గొన్నారు. కొండాపూర్ మండలం మల్కాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ ఇఫ్తార్ విందుకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మల్కాపూర్ సర్పంచ్ అనిల్, ఉప సర్పంచ్ ప్రవీణ్, సంగారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింహ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, నాయకులు శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం సంగారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని పోతిరెడ్డిపల్లి 11, 12 వార్డుల్లో జరిగిన ఇఫ్తార్ కార్యక్రమాల్లో నిర్మలా జగ్గారెడ్డి పాల్గొన్నారు. సంగారెడ్డి పట్టణంలోని 11వ వార్డు మసీదు వద్ద మాజీ వార్డు కౌన్సిలర్ గడ్డం సరిత–తులసి రామ్ ఆధ్వర్యంలో దావత్–ఇ–ఇఫ్తార్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఈ కార్యక్రమానికి స్థానిక ముస్లిం సోదరులు, ప్రజాప్రతినిధులు, వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ఉపవాస విరమణ చేశారు. ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ రంజాన్ మాసం సోదరభావం, సహనం, పరస్పర గౌరవం, సేవా భావాన్ని పెంపొందించే పవిత్ర కాలమని తెలిపారు. సమాజంలో అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా, సఖ్యతతో జీవించాలనే సందేశాన్ని రంజాన్ పండుగ అందిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ షఫీ, జైపాల్ రెడ్డి, స్థానిక నాయకులు, ముస్లిం మత పెద్దలు, యువకులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

